# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



శనివారం 13, మే 2023 16 పేజీలు






## కమనీయం.. రమణీయం.. రామయ్య కల్యాణం

2వ పేజీలో...




2 లో..

# పొగాకు బోర్డులో.. అసమ్మతి పొగలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

వర్జీనియా పొగాకు విభాగంలో నేటిదాకా అంతా గుట్టుగా సాగిపోయింది. ఉత్పత్తిదారులు-వ్యాపారులు.,వీరిమధ్యన ఏం జరిగిందో, మధ్యలో పొగాకు బోర్డు ఎలాంటి మధ్యవర్తిత్వ పాత్ర పోషించిందో.,వీటిమీద ఏనాడూ ఎలాంటి వివాదాలూ బయటపడలేదు. కానీ ఇన్ని దశాబ్దాల తరువాత, టొబాకో బోర్డు రైతు సంఘాల పేరుతో తీసుకున్న తాజా నిర్ణయమొకటి మాత్రం ఇప్పుడు రైతుల మధ్యన బేధాభిప్రాయాలు సృష్టించాయి. రెండు మూడు వర్గాలుగా విడిపోయి ఎవరికి వారు తమ మాటను మాత్రమే చెల్లించుకోవాలనుకునే దశకు పరిస్థితులు అదుపుతప్పుతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

విషయమేమంటే.,ప్రస్తుత వర్జీనియా పొగాకు సీజన్‌లో ప్రధానంగా ఉత్తరాంధ్రా తేలిక నేలల సాగు పరిధిలో (ఎన్‌ఎల్‌ఎస్) వడగండ్లు పడ్డాయి. అనేక ప్రాంతాల్లో దీని తీవ్రత చాలా ఎక్కువగా కూడా ఉన్న విషయం తెలిసిందే. కాగా ఈ దెబ్బ తగిలి పంటను

- అనధికారిక కలెక్షన్ల ప్రతిపాదనలపై ఆందోళనలు
- నష్టపోయిన రైతులకు ఆర్థిక చేయూత అశాస్త్రీయం
- ప్రభుత్వ తరపున పరిహామివ్వాలంటున్న రైతు ప్రముఖులు



2లో..

## భద్రాద్రి రామయ్య.. జీవో ఇప్పించయ్యా...!

-జలదీక్ష చేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

-భద్రాచలం గోదావరి వద్ద వినూత్నంగా నిరసన తెలిపిన జేపీఎస్‌లు



వివరాలు మెయిన్ పేజీలో...

## బీఆర్‌ఎస్‌తో పొత్తు కుదరకపోతే 119 సీట్లలో పోటీ

ఎమ్మెల్సీ సీట్లకు అంగీకరించేది లేదు

చర్చల తర్వాత నిర్ణయం ప్రకటిస్తాం

ప్రజా సమస్యలపై పోరుబాటలో రాజీ లేదు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

# మా సమస్యకు పరిష్కారం చూపిన తర్వాతే కదలనిస్తాం

**ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియను చుట్టుముట్టిన రైతులు**

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్

తమ సమస్యకు పరిష్కారం చూపిన తర్వాతనే కదలనిస్తామని రైతులు ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ వాహనాన్ని అడ్డుకున్నారు. 20 రోజులుగా పడిగాపులు కాస్తున్నామని మొక్కజొన్నలు తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం బయ్యారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనం సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు



2లో..




# పొగాకు బోర్డులో అసమ్మతి పొగలు

(మొదటి పేజీ తరువాయి..)

నష్టపోయిన రైతు సంక్షేమమంటూ.,యావత్ రైతాంగమందరినుంచీ విరాళాల సేకరణ కార్యాక్రమాన్ని బోర్డువారు ప్రకటించారు. 09.05. 2023 తేదీన జంగారెడ్డిగూడెం వేలం నిర్వహణాధికారి పేరుతో లైసెన్స్లున్న రైతులకు సమాచారాన్ని పంపారు. జంగారెడ్డిగూడెం -2 ఎపిఎఫ్ నెంబర్: 32 ప్లాట్‌ఫాం పరిధిలోని రైతులందరి నుంచీ ఒక్కో బ్యారన్‌కి రూ.300ల చొప్పున సేకరించేందుకు పొగాకు రైతు సంఘం తీర్మానించిందని, ఏదేని అభ్యంతరాలుంటే లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కూడా ఆ సందేశంలో పొందుపరిచారు. ఇలానే అన్ని వేలం కేంద్రాలకూ మెసేజ్‌లు అందించారు. మొత్తం 14వేల వర్జీనియా పొగాకు బ్యారన్లు ఫోర్స్‌లో ఉండగా, ఈ ప్రతిపాదనను అంగీకరిస్తే కనుక, మొత్తం రూ.42లక్షలు పోగవుతాయి. ప్రతిపాదన బాగానే ఉన్నా, కొందరు రైతు ప్రముఖులు మాత్రం భగ్గుమన్నారు. అసలు ఏ రైతు సంఘపు ఆమోదాన్ని పరిగణలోకి తీసుకున్నారో ? ఆ సంఘానికున్న ఎన్నిక అర్హత ఏమిటో ? చెప్పకుండా బోర్డు వారు ఇలా ఏకపక్ష తీర్మానాలను రైతులముందుకి తీసుకురావడం సహేతుకం కాదని అశ్వారావుపేటకు చెందిన పలువురు రైతు పెద్దలు పెదవి విరిచారు. నాల్గుగోడల మధ్యన కూర్చుని ఇలా నిర్ణయాలు చేయడం నియంతృత్వమనిపించుకుంటుందని, నొసలు చిట్లిస్తున్నారు. అశ్వారావుపేటలో ఓ రైతుకు ఈమధ్యన నేలస్వాభావిక లోపాలవల్ల నష్టవచ్చిందని, అలానే జీలుగుమిల్లి మండలంలో ఇదివరలో ఓ రైతు తీవ్ర నష్టం కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డారని, మరి అలాంటి తీవ్ర సందర్భాల్లోనే బోర్డు పెద్దలకు రైతు సంక్షేమం గుర్తుకు రాలేదని ఎద్దేవా చేస్తున్నారీ రైతులు. "మాడు" కి కూడా ఈరోజున కిలోగ్రాంకి మంచి ధర పలుకుతున్నదని, మరి ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైతే నష్టపోయారని బోర్డు చెబుతున్నదో వారు అసలు తమ పొగాకుని నూటికి నూరుశాతం అమ్మకుండా ఉన్నారా ? అని వీళ్ళు ప్రశ్నిస్తున్నారు. పూర్తిగా నష్టపోతేనే కదా ఇలాంటి మార్గంలో విరాశాల సేకరణకు అర్థం ఉంటుందంటున్నారు. నిజంగా రైతులు ఎవరైనా దెబ్బతింటే వాళ్ళని ఆదుకునేందుకు తాము ముందుంటామని, కానీ ఇదంతా ఓ వర్గపు ఆధిపత్యం కోసం సాగుతున్న క్రీడ కాబట్టి, తామంతా ప్రతిఘటిస్తున్నట్లు ప్రకటించారు.

**విరాళాల సేకరణలో బలవంతం లేదు :**

వేలం సూపరింటెండెంట్ సురేంద్ర దీనిపై జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రం సూపరింటెండెంట్ సురేంద్ర వద్ద ప్రస్తావించగా, ఆయన విషయాలను వివరించారు. రైతు సంఘ నాయకులందరూ కలిసి ఈనిర్ణయం తీసుకున్నారని, వగడంగ్ల కు పంటలు దెబ్బదిన్న రైతులకు ఏదో కాస్త ఆర్థిక చేయుత అందించేందుకు ఇది ఉపకరిస్తుందని, ఇష్టం లేని వారు ఈ రూ.300 ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన తేల్చి చెప్పారు. గోపాలపురం-దేవరపల్లి వేలం కేంద్రాల రైతులు కూడా ఒక్కో పొగాకుబ్యారన్‌కి రూ.200 ఇస్తున్నారని, నిజానికి ఆ కేంద్ర పరిధిలో వడగళ్ళు పడలేదని, జంగారెడ్డిగూడెం సర్కిల్‌లో మాత్రమే ఈ ఇబ్బంది ఉండగా, మరి ఆ ఆక్షన్‌సెంటర్ వాళ్ళు ఎందుకు ఇలా విరాళాలివ్వాలని, ఇదంతా కేవలం మనవత్వం కోసమేనని ఆయన పేర్కొన్నారు. ఏరైతయినా వాళ్ళకి కేటాయించిన 4 ఎకరాల విస్తీర్ణంలోని పంట మొత్తం నాశనం అవదని, ఎంతోకొంత చేతికి అందుతుందని దాన్ని వాళ్ళు అమ్ముకుంటే, తప్పని అనడం సరికాదని ట్రేడర్లకు ఇష్టమై వాళ్ళు ఆ సరుకుని కొనుక్కుంటే మధ్యలో మాకేంటన్నారు. వీళ్ళిచ్చే రూ.300 కోసం ఆ రైతులు తమ సమస్తాన్నీ వదులుకోవడం ఎలా వీలవుతుందని ఎవస్ ప్రశ్నించారు. బెనిఫిషిరీ జాబితా కూడా సిద్ధమైందని, ఇది కూడా రైతుసంఘాల వారి పర్యవేక్షణ లోనే జరిగిందని, ఎక్కడా ఏ దశలోనూ భారత పొగాకు బోర్డు ప్రమేయం ఉండదని, ఇవన్నీ ట్రైంవేస్ట్ పాలిటిక్స్‌గా కొట్టిపారేశారు ఐతే ఇక్కడో ట్విస్ట్ ఉంది. ఏమంటే.,ఎవరైతే రైతులు వడగండ్లకు దెబ్బతిన్నారని అంటున్నారో, మరి వాళ్లు వాళ్ళకి ఇచ్చిన టార్గెట్లు చేరుకున్నారా ? లేక ఆ లక్ష్యాలు దాటి కూడా పొగాకుని ట్రేడ్ చేశారా ? అనే రెండు ప్రశ్నలకు వచ్చే జవాబులు మాత్రం ఇక్కడ ప్రధానమవుతాయి.



## మా సమస్యకు పరిష్కారం చూపిన తర్వాతే కదలనిస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియనాయక్, మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. కాగా విషయం తెలుసుకున్న రైతులు ఎమ్మెల్యే కాన్వాయికి అడ్డుతగిలారు. దీంతో ఎమ్మెల్యే దిగివచ్చి రైతులతో మాట్లాడే ప్రయత్నం చెయ్యగా అత్మీయసమ్మేళనం తర్వాత ముందు తమ గోస ఏందని ప్రశ్నించారు. 20రోజులుగా పడిగాపులు గాస్తున్నామని ఎవ్వరూ పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యకు పరిష్కారం చూపిన తర్వాతనే కదలనిస్తామని అప్పటిదాక ఈ రోడ్డుపైననే ఉండాలని రైతులు అనడంతో తాను ఆత్మీయ సమ్మేళనం అయిన తర్వాత వస్తానని చెప్పి వెళ్లిన ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రం వద్దకు వచ్చిరైతులు చెప్పిన విషయాలను విని అటు తర్వాత కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడారు.

రైతులు తెచ్చిన మొక్కజొన్నలు మొత్తం తీసుకోవాలని ఏమైనా అక్కడ అక్కడ నల్లగింజ ఉన్నా తీసుకోవాలని కోరారు,కాని అదికారులు ప్రజాప్రతినిదులు చెప్పినా తాము నల్లగింజలు ఉంటే తీసుకోమని అదికారులు రైతులకు స్పష్టం చేశారు. మాకు అధికారికంగా ఏమైనా ఆదేశాలు వస్తేనే సాధ్యమని చెప్పడంతో రైతులు నిరాశ చెందారు ఏమ్మెల్యే చెప్పినా ప్రయోజనం లేకుండా పోయిందనే ఆవేదనతో రైతులు ఉన్నారు. ఇదిఇలా ఉండగా నాణ్యమైన మక్కలు ఉన్నప్పటికి 20రోజులుగా కాంటాలు పెట్టడంలేదని రైతులు తెలిపారు.ఇదే సమయంలో ప్రభుత్వమే గన్నీ బస్తాలు సరఫరా చేస్తున్నదని కాని పూర్తిగా చినిగిపోయి చిల్లులు పడి ఉన్నబస్తాలను రైతులకు ఇచ్చికాంటాలు పెడితే చినిగిపోయిన బస్తాలో వచ్చిన లోడును ఎయంసి గూడూరులో దిగుమతి చేసుకోవడంలేదని 320బస్తాలు చినిగి పోయినవాటిలో కాంటాలు పెడితే ఎయంసి తిరస్కరించడం వల్ల రైతుపై అదనంగా మరో25రూపాయలు బస్తాకు ఇవ్వాల్సి వచ్చిందని హమాలీలు తిరగబోసి మరల కాంటాలు పెట్టడంవల్ల రైతురెండుసార్లు ఇవ్వాల్సి వచ్చింది బయ్యారంకు చెందిన కేస బిక్షంకు చెందిన 320 బస్తాలు చినిగిపోయి బొక్కలు పడిపోయిన,వాటిలో కాంటాలు పెట్టడం వల్ల రైతుకు అదనంగా రూ 8500బారంపడింది మొత్తంగా రైతుకు రూ 17000 ఖర్చు వచ్చింది మా తప్పులేదు కాని మా పైననే బారం మోపడంఏమిటని ఎమ్మేల్యేను రైతులు ప్రశ్నించారు.ఏదిఏమైనా రైతుల దాన్యంను వేగంగా తరలించడంలో అదికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తున్నది. కనీసం జిల్లాలోని ప్రజాప్రతినిధులు చినిగిపోయిన చిల్లులు పడిన గోనే సంచులను ఎందుకు సరఫాచేస్తున్నారని ప్రశ్నించని పరిస్థితి నెలకొంది.జిల్లాలోనే మంత్రి యంపి మాజీమంత్రులు ఎమ్మెల్యేలు అదికారులు ఉన్నా, 20రోజులుగా కొనుగోలు కేంద్రంలోనే రైతులు మొక్కజొన్నలు పోసుకుని అక్కడే రాత్రిపగలు ఉంటున్నా, స్పందించని పరిస్థితి.ఎందుకో పాలకులకు రైతులంటే చులకన బావనే ఉందని కనీసం తాగునీరులేదు ఎండలోనే పడిగాపులు అందుకు తాము20రోజులుగా ఎదురుచూడటమే నిదర్శనమని రైతులు అవేదనతో చెప్పారు.కనీసం ఇప్పట్టికైనా స్పందిస్తారో లేదంటే యదావిదిగానే కొనసాగుతందో చూడాలి.

## భద్రాద్రి రామయ్య .. జీవో ఇప్పించయ్యా ...!

**భద్రాచలం/దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**

భద్రాద్రి రామయ్య ప్రభుత్వం ద్వారా జీవో ఇప్పించయ్య అంటూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు భద్రాచలంలోని గోదావరి వద్ద శుక్రవారం జలదీక్ష చేపట్టి వినూత్నంగా నిరసన తెలిపారు. గత 15 రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సర్వీసు రెగ్యూలరైజేషన్ కోసం సమ్మె చేస్తున్నారు. ఇందులో భాగంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులందరూ భద్రాచలం గోదావరి నదిలో దిగి జలదీక్ష చేపట్టి తన నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు జేపీఎస్ నాయకులు మాట్లాడుతూ .. విపత్కర పరిస్థితుల్లో గత సంవత్సరం సంబవించిన గోదావరి వరదల సమయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్వులు తమ కుటుంబసభ్యులు వదిలి ప్రాణాలకు తెగించి వరదల్లో ప్రజలకు సేవ చేశారని భద్రాచలంలో జరిగే శ్రీరామనవమిలో పాల్గొని శ్రీరామనవమి విజయవంతం చేయుటకు తమ సేవలను భక్తులకు అందించారని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తద్వారా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు జేపీఎస్‌లు గ్రామాలలో అనేక సేవలు అందిస్తున్నారని, గ్రామాలలో పచ్చదనం వెల్లువిరిసేలా ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవలందిస్తున్న జేపీఎస్‌లకు ప్రొబేషన్ కాలాన్ని సర్వీసుగా పరిగణించాలని 1 నోటిఫికేషన్, 1 రెగ్యులైజేషన్ చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భద్రాచలం రామాలయం వద్ద శ్రీరామచంద్రస్వామి వారిని వేడుకుంటూ భద్రాద్రి రామయ్య ప్రభుత్వంతో జీవో ఇప్పించయ్యా అంటూ నినాదాలు చేశారు. ఈ






కార్యక్రమంలో భద్రాద్రి జిల్లాలోని జేపీఎస్‌లతో పాటు దుమ్ముగూడెం మండలానికి చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులందరూ పాల్గొన్నారు.

## కమనీయం .. రమణీయం.. రామయ్య కల్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ



కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## సుకుమాలో ఎదురుకాల్పులు

### -మావోయిస్టు మృతి

**చర్ల ప్రభాతవార్త:**

చత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లాలో మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు మృతిచెందగా భారీ ఎత్తున మావో సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సిర్సేటి గ్రామ సమీపంలో కొడెల పారా అటవి ప్రాంతంలో కూబింగ్ ఆపరేషన్ ముగించుకొని తిరుగు ప్రయాణం భద్రతా బలగాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో మావోయిస్టు దాడి నుంది తేరుకున్న భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరపగా ఈ కాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందగా మరో నలుగురు గాయపడినట్లు తెలిసింది. ఈ ఎదురుకాల్పులో డిఆర్‌జివస్, టిఎఫ్‌సిఆర్‌పిఎఫ్ బలగాలు సంయుక్తంగా పాల్గొన్నాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకొని కూబింగ్‌ను ముమ్మరం చేసారు. ఎదురుకాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టు మృతదేహం గురించి అరా తీస్తున్నట్లు సుకుమా జిల్లా ఎస్‌పి తెలిపారు.

# యూత్ డిక్లరేషన్‌తో తీరనున్న తెలంగాణ ఆకాంక్ష

-రైతు డిక్లరేషన్,యూత్ డిక్లరేషన్‌లతో తెలంగాణకు ఎంతో మేలు -కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

-జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాందాస్‌నాయక్



వైరా, మే12,(ప్రభాతవార్త): ఈ నెల8వ తేదీన సరూర్‌నగర్‌లో ప్రియాంకగాంధి ప్రవేశపెట్టిన యూత్ డిక్లరేషన్‌తో తెలంగాణ అసలైన ఆకాంక్ష నెరవేరనున్నట్లు జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు, వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు నియోజకవర్గ ఇంచార్జి మాలోతు రాందాస్‌నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. యువ సంఘర్షణ సభ విజయవంతం అయిన సందర్భంగా శుక్రవారం వైరా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్ళు, నిధులు, నియామకాలతో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, నాడు తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది ఆత్మ బలిదానాలు చేసుకుంటే నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధి ఉమ్మడి రాష్ట్రంలో పార్టీకి నష్టం జరుగుతుందని భావించినా ఏ మాత్రం వెనక్కు తగ్గకుండా ఎలాగైనా తెలంగాణ ప్రాంతవాసులకు న్యాయం జరగాలని ఉద్దేశ్యంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి సోనియమనమ అని అన్నారు. తన తల్లి కలలు గన్న తెలంగాణ ఆకాంక్ష ఇంకా నెరవేరలేదనే ఉద్దేశయంతో ప్రియాంకగాంధి సరూర్‌నగర్‌లో 8న నిరుద్యోగ యువతకు లాభం చేకూర్చే విధంగా డిక్లరేషన్‌ను ప్రకటించడం పట్ల జిల్లా కాంగ్రెస్ తరపున అభినందనలు తెలిపారు. సభ విజయవంతానికి కృషి చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారులపై ఉన్న అన్ని కేసులు ఎత్తివేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు సెంట్రలైజడు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను ఏర్పాటు చేసి 7 జోన్‌లలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లను ప్రతి జిల్లాలో పెట్టి స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్లను నెలకొల్పడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రైవేటు కంపెనీల్లో తెలంగాణ యువతకు 75% రిజర్వేషన్ కల్పించేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. రాహుల్‌గాంధి ప్రవేశపెట్టిన రైతు డిక్లరేషన్‌తో ప్రియాంకగాంధి ప్రవేశపెట్టిన యూత్ డిక్లరేషన్‌తో తెలంగాణ అసలైన ఆకాంక్ష ఫలించనుందని తెలిపారు. రాష్ట్రంలో కెసిఆర్, దేశంలో మోడీ ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని, త్వరలోనే ప్రజలు వారిని గద్దె దింపుతారని అన్నారు. అనంతరం వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి తెలంగాణ ఏర్పాటు చేసిన పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఎంతోమది ఆత్మ బలిదానాలు చేసుకుంటే నేడు ఉద్యమానికి సంబంధం లేని వాళ్ళు పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. కెసిఆర్ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాత్ యాత్రకు అనుసంధానంగా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా రేవంత్‌రెడ్డి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. నిరుద్యోగ యువత అధైర్యపడవద్దని, రానుంది ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని, ఖచ్చితంగా ఉద్యమ నినాదాలు తీరనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, బొళ్ళ గంగారావు, ఫణితి శ్రీను, పల్లపు కొండలు, కొమరనేని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ప్రాజెక్టుతో బయ్యారం సస్యశ్యామలం



బయ్యారం మే 12 (ప్రభాతవార్త): బయ్యారం మండలాను పచ్చని పంటలతో సస్యశ్యాలం చేస్తామని సీతారాం ప్రాజెక్టుతో నీటిని తెచ్చి బయ్యారం పెద్దచెరువును రిజర్వాయర్ చేసి మండలంతోపాటు, గార్ల, డోర్నకల్ మండలాలలో రెండు పంటలు పండించే విదంగా చేస్తామని మాజీమంత్రి తుమ్మలనాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించగా ఈ సభకు ముఖఅతిథిగా వచ్చిన తుమ్మల ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ఆదేవిందగా సంక్షేమ పథకాలను వివరించారు. దేశంలో ఎక్కడాలేని విదంగా 24గంటలకరెంటు ఇస్తున్నఏకైక రాష్ట్రం తెలంగాణ అని ప్రజలకు స్వచ్ఛమైన నీటిని మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్నామని అన్నారు. బయ్యారం మండలంలో బయ్యారం పెద్దచెరువును మీడియం ప్రాజెక్టుగా చేసుకున్నామని ఇక సీతారాం ప్రాజెక్టు ద్వారా నీటిని తేవడం జరుతుందని ప్రతిపాదనలు పంపామని ఈలోపు కాలువల మరమత్తులు చేపట్టాలని కోరుతున్నారని ఇదికూడాపూర్తి చేస్తామని అన్నారు. రోళ్లపాడులో నాడు సియం శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు ,బయ్యారం పెద్దచెరువును రిజర్వాయర్ చేసి సాగునీటికి ఇబ్బంది లేకుండా చేస్తామని స్పష్టం చేశారు మాజీమంత్రి. ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియనాయక్ మాట్లాడుతూ దేశం మొత్తం కెసిఆర్ వైపే చూస్తున్నదని ఇప్పటికే అనేక రాష్ట్రలలోని ప్రజలు తెలంగాణ మోడలు కావాలని కోరుకుంటున్నారని అనేకమంది బారీగా బిఆర్ఎస్‌లో చేరుతున్న విషయంను గుర్తుచేస్తూ, తెలంగాణ ప్రజలు పట్టం కట్టేది కెసిఆర్ పాలనకే అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో యంపిపి చేపూరి మౌనిక, వైస్ యంపిపి బిఆర్ఎస్ మండలఅధ్యక్షుడు తాతాగణేష్. యంపిటిసి శైలజా ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వీరబోయిన కవిత, సొసైటిచైర్మన్ మూల మధుకర్‌రెడ్డి,రైతు సమన్వయ జిల్లానాయకులు కొండెడ్డి సోమిరెడ్డి, మండల కన్వీనర్ రేఖా ఉప్పలయ్య, ఎనుగుల ఐలయ్య, ఎనుగుల రాకేష్, సూరం సుదాకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



## రాక్రే, రేవంత్‌రెడ్డిలను కలిసిన చరణ్‌రెడ్డి

కామేపల్లి, మే 12, (ప్రభాతవార్త ): యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి రాక్రే, టీపీసీసీ అధ్యక్షులు ఎనుములఅ రేవంత్‌రెడ్డిలను శుక్రవారం కలిశారు. పాలేరు నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి యువజన నాయకులు ముఖ్యమని యువతకు ప్రాధాన్యత ఇస్తుందని రేవంత్‌రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగాలని అందుకు తన వంతు కర్తవ్యం కావాలని, నియోజక వర్గంలో యూత్ డిక్లరేషన్ ప్రణాళిక రూపం నుంచి గ్రామాలలో ముందుకు తీసుకెళ్తానని పీసీసీ అధ్యక్షులకు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి తెలిపారు. త్వరలో పాలేరు నియోజకవర్గంలో పూర్తిస్థాయి ప్రణాళికను రూపొందించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పరిపాలన ఏ విధంగా ఉంటుందో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చేందుకు తాను కాంగ్రెస్ పార్టీకి క్రియాశీలకంగా పని చేస్తానని రేవంత్‌రెడ్డికి తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి



టేకులపల్లి, (ప్రభాతవార్త): కురుస్తున్న అకాల వర్షాలతో కోయగూడెం గ్రామ సమీపంలో విద్యుత్ షాక్‌కు గురైై రెండు గేదెలు మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. బాధితుల కథనం ప్రకారం కోయగూడెం గ్రామానికి చెందిన పెరుగు నాగయ్య, దాసరి మల్లయ్యకు చెందిన గేదెలు ఉదయం మేతకు వెళ్లినాయని గ్రామ సమీపంలో విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన స్తంబాలు వరిగి తీగలు కిందపడి ఉండటంతో ఆతీగలు తగలి గేదెలు రెండు అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. విటి విలువ సుమారు ఒక్కోక్కటి 50వేలు ఉంటుందని అన్నారు. విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంబాలకు అమర్చె తీగలు పకడ్బందిగా ఉండాలని మండల రైతులు కోరుతున్నారు.

## అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

అన్నపురెడ్డిపల్లి, మే 12, (ప్రభాతవార్త): మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో శుక్రవారం తెల్లవారు జామున అనారోగ్యంతో మహిళఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. యస్.ఐ షాహిన తెలియజేసిన వివరాల ప్రకారం చిన్నం వాణి (25) అనారోగ్య కారణంగా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి అచ్చన సుబ్బారావు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, మృతురాలికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారని తెలిజేశారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



సత్తుపల్లి, మే 12, (ప్రభాతవార్త): విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ రైతు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ సూర్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.....మండల పరిధిలోని తుంబూరు గ్రామానికి చెందిన బత్తుల నాగరాజు 49 తన వరి పొలంలో మిషన్ తోటి వరి కోత కోయిస్తుండగా కరెంటు వైర్లు అడ్డుగా ఉన్నాయని చేతితో పట్టుకొని పైకి లేపడంతో విద్యుత్ షాక్ కొట్టి స్పృహకోల్పోయాడు. 108 కి సమాచారం అందించడంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలున్నారు. భార్య వెంకటేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రైలుబండి నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



కొత్తగూడెం క్రైం, మే 12 - (ప్రభాతవార్త): ఈ నెల 11వ తేదీన రాత్రి ఒక గుర్తు తెలియని పురుషుడు వయస్సు దాదాపు 40 సంవత్సరాలు నుంచి 45 సంవత్సరాల మధ్య ఉంటుంది. మహబూబాబాద్ గుండ్రాతిమడుగు రైల్వే స్టేషన్ల మధ్య కేఎం నం. 439/21-22 దగ్గరలో గుర్తు తెలియని రైలు బండిలో నుంచి ప్రమాదశాత్తు జారిపడి చనిపోయినట్లుగా కనపడుతోంది. చనిపోయిన వ్యక్తి తెలుపురంగు షర్టు, నలుపు చుక్కలు, బ్రౌన్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. నలుపు, తెలుపు రంగు తల వెంట్రుకలు, ఛామనచాయ రంగు, చనిపోయిన అతని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవు. కానీ భద్రాచలం రోడ్ నుంచి సికింద్రాబాద్‌కు రైలు టిక్కెట్ ఉంది. శవాన్ని మహబాద్ గవర్నమెంట్ ఆస్పత్రి మార్చురీ రూంలో భద్రపర్చారు. డోర్నకల్ ప్రభుత్వ రైల్వే పోలీస్ ఎస్సై కే.శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చనిపోయిన వ్యక్తి గుర్తింపు ఏమైనా వివరాలు తెలిసిన వారు డోర్నకల్ రైల్వే పోలీసులను 9440627537, 9440700030 నంబర్‌కు సంప్రదించి తెలియజేయాలని కోరారు.




# అభివృద్ధిని చూసి ఓర్వలేక రేగాపై విమర్శలు

## -విమర్శలు చేస్తే సహించేది లేదు

## -బూర్గంపహాడ్ మండల కమిటీ

సారపాక, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో సొసైటీ చైర్మన్ బిక్షాని శ్రీనివాసరావు ఇంటి వద్ద శుక్రవారం జరిగిన అత్యవసర సమావేశంలో బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్షాని శ్రీనివాసరావు, టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యాక్రమాలు, అభివృద్ధి చూసి ఓర్వలేక భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య గురువారం ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావుపై విమర్శలు చేయడం చాలా విడ్డూరంగా ఉందని, బూర్గంపహాడ్ మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక అభివృద్ధి పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక ఏం చేయాలో అర్థం కాక భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య గురువారం దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరంలో జరిగిన కార్యక్రమంలో రేగా కాంతారావుపై విమర్శలు చేయడం అత్యంత దారుణమని, హేయమైన చర్య అని వారు అన్నారు. ఇన్ని సంవత్సరాలు ఇవ్వని తునికాకు బోనస్‌ను సుమారుగా రూ.600కోట్ల రేగా కాంతారావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తూ ఉంటే చూసి ఓర్వలేక నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ.. ఉంటే చూస్తూ ఊరుకునేది లేదని, రాబోయే కాలంలో తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి దిశగా మరింత ముందుకు పోతుందని వారు అన్నారు. అంతేకాకుండా భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి దళితబంధు విషయంలో కూడా అనేక మంది దళితుల దగ్గర డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయని వారు అన్నారు. అభివృద్ధి గురించి మాట్లాడుతూ.. ఉంటే ఎందుకంత భయం అని మండల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని రేగాను ఒక్క మాట అన్న సహించేది లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు వారాల వేణు, పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఏసోబు, చుక్కపల్లి బాలాజీ, బిట్ర సాయిబాబా, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి, కర్రి నాగేశ్వరరావు, బిజ్జంకి కనకా చారి, ఎస్సి సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి పంగి సురేష్, ఉపాధ్యక్షులు సూదిపాక ఈశ్వర్, మూడు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు ఆసుపత్రులను, ల్యాబ్‌లను ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారిణి

## -అర్హత లేని 8 ఆసుపత్రులపై సీజ్ వేటు, 21 ఆసుపత్రులకు నోటీసులు జారీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జె.వి.ఎల్ శిరీష ఆధ్వర్యంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో ఏడు టీములుగా ఏర్పడి భద్రాచలం పట్టణంలోని పలు 43 ప్రైవేట్ ఆసుపత్రులను, ల్యాబులను, డయాగ్నోస్టిక్ సెంటర్లను, స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసారు. రికార్డులను పరిశీలించడం జరిగింది. అర్హత లేని 8 ఆసుపత్రులకు సీజ్ చేయడం జరిగింది. 21 ఆస్పత్రులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కొత్తగూడెం డాక్టర్ సుకృత, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బాలాజీ, డాక్టర్ చైతన్య, డాక్టర్ హర్షనాయక్, డిప్యూటీ డెమోలు ఫయాజ్ మెయిద్దీన్, నాగలక్ష్మి, సిహెచ్ఓ నాగభూషణం, రామకృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్లు విజయ్‌కుమార్, బేబీ, రమణారెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ గొంది వెంకటేశ్వర్లు, హెచ్ఎస్ హరికృష్ణ, ఎల్‌డి కంప్యూటర్ రాంబాబు, కవిత, రాకేష్, ధనుజ, శ్రీకాంత్, శ్రీధర్, యాకూబ్‌బాబా, ఉమామహేశ్వరి అప్పన్న, ఇమామ్ సాంబశివరావు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోయేది ఆర్ఎస్పి ఆధ్వర్యంలోని బిఎస్పినే

## -జిల్లా ఇన్చార్జ్ తడికల శివకుమార్

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండలం రాళ్లగూడెం గ్రామంలో బిఎస్పీ మండల అధ్యక్షుడు కూరపాటి వీర్రాజు ఆధ్వర్యంలో రాళ్లగూడెం పోలింగ్ బూత్ స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఎస్పీ పార్టీ జిల్లా ఇన్చార్జ్ తడికల శివకుమార్ మాట్లాడుతూ.. బిఎస్పి పార్టీ భద్రాచలం నియోజకవర్గంలో పోలింగ్ బూత్ నిర్మాణంతోఓ బలోపేతంగా తయారవుతోందని, అన్ని వర్గాల ప్రజలు బిఎస్పిని రాష్ట్రం రాజకీయ ప్రత్యామ్నాయ వేదికగా భావించి చేరుతున్నారని అన్నారు. తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో సత్తా చాటుతుందని, ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాళ్లగూడెం పోలింగ్ స్టేషన్ కమిటీని నియామించారు. అధ్యక్షుడుగా కాక నర్సింహరావుని నియమించడం జరిగింది. అనంతరం జరిగిన వేరొక సమావేశంలో గోగు బాక గ్రామకిమిటీని, అధ్యక్షుడుగా సరియం వెంకటేష్‌ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాళ్లగూడెం, గోగుబాక పోలింగ్ బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు.



# రేపే హనుమజ్జయంతి ..!!

## -శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం విశేష పూజాకార్యక్రమాలు


భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

ఆదివారం శ్రీహనుమజ్జయంతిని పురస్కరించుకుని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 5.30 గంటల నుండి 6.30 గంటల వరకు అభిషేకం, ఉదయం 8 గంటలకు తమలపాకు పూజ నిర్వహించబడునని, అదేవిధంగా సాయంత్రం శ్రీస్వామి వారితో కలిసి శ్రీఆంజనేయస్వామి వారి తిరువీధి సేవ, విశేష భోగ నివేదన వంటి విశేష కార్యక్రమాలు నిర్వహించబడునని తెలియజేశారు. ఉదయం నుండి సుందరాకాండ పారాయణను ఇరువురు పండితులచే నిర్వహించబడునని తెలియజేశారు. ఉత్సవముల సందర్భంగా అశేషంగా విచ్చేయు హనుమంద్ స్వాములు, భక్తులు సౌకర్యార్థమై స్వచ్ఛంద సంస్థల సహకారంతో మంచినీరు, మజ్జిగ వితరణ చేయబడునని తెలియజేశారు. పడమర రాజగోపురం ఎదురుగా ఉచిత క్యూలైన్ వద్ద ఒక కౌంటర్, తూర్పు మెట్ల వైపున గల ప్రసాదాలము రెగ్యులర్ కౌంటర్‌ల వద్ద ప్రసాదాలు విక్రయించబడునని తెలిపారు.

# 21న ఛలో విశాఖపట్నం జయప్రదం చేయండి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఆదివాసీల అస్తితవన రక్షణకై పర్యావరణ జీవ వరణాల పరిరక్షణకై జరుగుతున్న అఖిలబారత ఆదివాసిని జయప్రదం చేయాలని కోరుతూ బూర్గంపహాడ్ మండలంలోని సోంపల్లి దగ్గర కరపత్రాలు ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. నూతన అటవీ సంరక్షణ నియమాల పేరుతో 2022 కొత్త చట్టాలను తీసుకువచ్చి అడవులలో నివసిస్తున్న ఆదివాసీ గిరిజనులను తెల్లగొట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలను వ్యతిరేకిస్తూ ఈనెల 21న విశాఖపట్నంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం దాబా గార్డెన్‌లో అఖిలభారత స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకి ఆదివాసీలు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌రెడ్డి, రాము, దూలయ, గణేష్, మడివి కృష్ణ, మడివి రాజు, మడివి జోగయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# చిన్నఆర్లగూడెంలో మంచినీటి సమస్య పరిష్కరించండి

## -సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని చిన్నఆర్లగూడెంలో ప్రజలు త్రాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారని ఆ గ్రామంలో మంచినీటి సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద కార్మిక సంఘం జిల్లా నాయకుడు సున్నం వీరభద్రం, అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో దుమ్ముగూడెం ఎంపీడీవో కార్యాలయంలో మంచినీటి సమస్యపై సూపరింటెండెంట్ సునందన్‌రావుకు శుక్రవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. చిన్నఆర్లగూడెం గ్రామంలోని కల్లూరి వారి గుంపులో తీవ్ర మంచినీటి సమస్య ఉందని ఆ గుంపులో మంచినీటి చేతిపంపులు కూడా లేవని మిషన్ భగీరథ నీళ్ళు రాక గుంపు ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. వెంటనే మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహారావు, కల్లూరి సుమతి, జయ సీత, సాయన్న, సీతారామమ్మ, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

నేడు దుమ్ముగూడెం మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దుమ్ముగూడెం విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దుమ్ముగూడెం సబ్ స్టేషన్ నందు విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

# నర్సుల సేవలు మరువలేనివి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రజలకు నర్సులు అందిస్తున్న సేవలు మరువలేనివని, నర్సుల ప్రాముఖ్యత ఎంతో ముఖ్యమని కరోనా సమయంలో ప్రజలకు వైద్యసేవలు అందించడంలో నర్సులు ప్రముఖ పాత్ర వహించారని పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రేణుకారెడ్డి అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పర్ణశాల పీహెచ్‌సీలో పీహెచ్‌సీ సిబ్బంది కేక్‌ను కట్ చేసి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ రామలక్ష్మి, హెచ్‌వీ అనసూర్య, హెచ్‌ఏ నాగేశ్వరరావు, ఎల్.టీ.విద్యాసాగర్, స్టాఫ్‌నర్స్, పలువురు ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# మధిర సర్కిల్‌లో పోలీస్‌కమీషనర్ పర్యటన

## -మధిరటౌన్,,బోనకల్ స్టేషన్ల తనిఖీ - ఎస్‌హెచ్‌వోలు, సిబ్బందికి పలు సూచనలు

*మధిర,మే12ప్రభాతవార్త*

ఖమ్మం పోలీస్‌కమీషనర్ విష్ణుఎస్‌వారియర్ శుక్రవారం మధిర సర్కిల్‌లో సాధారణ తనిఖీలలో బాగంగా పర్యటించారు. తొలుత ఆయన మధిర పట్టణ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఆయన ఎస్‌హెచ్‌వో సోమనతీష్‌కుమార్, నిబ్బందినుండి గౌరవవందనాన్ని స్వీకరించారు. ఈనెల 21న ఖమ్మంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళాకు సంబందించిన వాల్‌పోస్టర్లను ఆయన వైరా ఎసిపి రెహామాన్,మధిరసిఐ ఒడ్డేపల్లిమురళితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలను, రికార్డుగది,కంప్యూటర్‌గది తనిఖీ చేసి, అనంతరం స్టేషన్‌కు సంబందించిన కేసుల రికార్డులను పరిశీలించారు. పలు అంశాలపై ఎస్‌ఐ సతీష్‌ను వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన అదనపుఎస్‌ఐగా విధుల్లో చేరిన స్వప్నకు పలు సూచనలు చేసారు. ఈక్రమంలో స్టేషన్ పరిధిలో ట్రాఫిక్, నిషేధిత మాదకద్రవ్యాలు, అక్రమరవాణాలకు సంబందించి పలు ఆదేశాలిచ్చారు. రోడ్డుప్రమాదాలకు సంబందించి కఠిన నిబందనలు అమలుచేయాలని, వాహనాల తనిఖీలతో పాటు నిబంధనలు అతిక్రమించిన





వారిపై ఆర్‌టిఎ రూల్స్‌మేరకు చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చిన సిపికి పలువురు సిబ్బంది తమ సమస్యలను ఆయనకు విన్నవించారు. అనంతరం ఆయన మధిర సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడి నుండి బోనకల్ పిఎస్‌కు వెళ్లారు. ఎస్‌హెచ్‌వో కవిత ఆయనకు పోలీస్‌గౌరవస్వాగతాన్ని పలికారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి మొక్కను నాటారు. సిబ్బంది పలువురికి రివార్డులను అందచేసారు.రికార్డులను తనిఖీ చేసిన ఆయన ఆంధ్ర-తెలంగాణ సరిహద్దు ప్రాంతం పరిధిగా ఉన్న స్టేషన్ పరిధిలో నిఘాను కట్టుదిట్టం చేయాలని, పెట్రోలింగ్‌తో పాటు వాహనాల తనిఖీలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. రికార్డుల విషయంలో అలసత్వం ఉండకుండా కేసుల సత్వర పరిష్కారం దిశగా పనిచేయాలన్నారు. మధిర సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు ఆయన ఎర్రుపాలెం, మధిరటౌన్, బోనకల్ పోలీస్‌స్టేషన్లలలో సాధారణ తనిఖీలను చేయగా, మధిరరూరల్ పిఎస్ పరిశీలన వాయిదాపడింది. కమీషనర్ సర్కిల్‌లో పర్యటన నేపథ్యంలో పోలీస్‌శాఖ యంత్రాంగం ట్రాఫిక్ పై ప్రత్యేకదృష్టి సారించింది. జిల్లాలో మధిర సర్కిల్ పరిధిలో గడిచిన రెండేళ్ళకాలంగా ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు, నేరసంఘటనలు, రాజకీయ ఘర్షణలకు తావులేకుండా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ప్రత్యేక నియంత్రణ,పర్యవేక్షణ చర్యలను కొనసాగించడం, పలు కేసుల్లో లోతైన విచారణను నిర్వహించి నేరస్తులను అరెస్టులు చేయడం పట్ల కమీషనర్ సిఐతో పాటు ఎస్‌హెచ్‌వోలను అభినందించారు.

# ముస్సిపాలిటీలో పడకేసిన పారిశుద్ధ్యం

## - పట్టణంలో పర్యటించిన బిజెపి బృందం - బిఆర్ఎస్ 'గుడ్‌మార్నింగ్‌మధిర'పై విమర్శలు

*మధిర,మే12ప్రభాతవార్త*

మధిర ముస్సిపాలిటీ పరిధిలోని పట్టణ ప్రాంతంలో ఏవీధిలో చూసినా పారిశుద్ద్యం అస్తవ్యస్థంగా తయారైందని బిజెపినాయకులు విమర్శించారు. శుక్రవారం మధిర పట్టణంలో పర్యటించిన నాయకులు పట్టణంలోని మడుపల్లికి వెళ్ళే రహదారికి ఇరువైవులా అపరిశుభ్రతతో కూడిన పరిస్థితులు ఈప్రాంతం మీదుగా నిత్యం ప్రయాణిస్తున్న ప్రజలకు దుర్గంధాన్ని వెలువరిస్తున్నాయని, దీనివలన ఈప్రాంతం మీదుగా రావాలంటేనే ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొన్నదన్నారు. అలాగే పట్టణంలోని మసీద్,షాదీఖానా ప్రాంతాలు, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం తో పాటు అనేక ప్రాంతాలలో రోడ్లపైనే చెత్త కుప్పలుగా ఉండడం, వీటికితోడు పందులు సంచరిస్తూ ఈకుప్పలను చిందరవందర చేస్తుండడం వలన పట్టణంలో పారిశుద్ద్యంపై పాలకవర్గానికి, అధికారులకు ఏమేరకు చిత్తశుద్ధి ఉందో వెల్లడవుతున్నదన్నారు.



రాయపట్నం రోడ్ ప్రాంతం వద్ద ఉన్న డంపింగ్‌యార్డ్‌ను ఇక్కడినుండి తరలించాలని ఎన్నోఏళ్ళుగా ప్రజలు కోరుతున్నా ఇప్పటివరకు దీనిపై స్పందనేకరువైందన్నారు. కోట్లరూపాయలతో అభివృద్ది పనులు చేపడుతున్నామని, స్వచ్ఛతకు ప్రతిరూపంగా మధిరను తీర్చిదిద్దామని గుడ్‌మార్నింగ్ మధిర పేరుతో బిఆర్‌ఎస్‌నాయకులు, ముస్సిపాలిటీ యంత్రాంగం పాలకవర్గం చేసుకుంటున్న ప్రచారంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన నాయకులు ఇప్పటికైనా చెత్తమధిరను స్వచ్ఛమధిరగా మార్చేందుకు డంపింగ్‌యార్డ్ మార్పుకు చర్యలు తక్షణమే చేపట్టాలని డిమాండ్‌చేసారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ముస్సిపాలిటీకార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరినాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శి చిలువేరుసాంబశివరావు,రామిశెట్టినాగేశ్వరరావు,ఎ—పట్లరమేష్,రామయోగేశ్వరరావు,గడిదేపల్లివేణు, కుక్కలరాము,శివ తదితరులున్నారు.

# యూత్ డిక్లరేషన్‌తో యువతలో జోష్



*మధిర,మే12ప్రభాతవార్త*

కాంగ్రెస్‌పార్టీ ఇటీవలి సరూర్‌నగర్‌లో నిర్వహించిన యువసంఘర్షణ సభలో ప్రకటించిన యూత్‌డిక్లరేషన్‌తో తెలంగాణ యువతలో కాంగ్రెస్‌పార్టీపై నమ్మకాన్ని పెంచిందని ఆపార్టీ మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్ పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో యూత్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యమ పోరాటాలతో అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను ఆదుకునే దిశగా ప్రత్యేకంగా రూ.25వేల పింఛన్‌ను, అధికారంలోకి వచ్చిన తొలిఏడాదే 2లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యో గులకు నెలకు రూ.4వేలభృతి, ప్రభుత్వ రాయి తీలతో నడిచే కర్మాగారాల్లో 75శాతం స్థానికులకే ఉద్యోగ అవకాశాలకల్పన వంటి అంశాలు రానున్న తెలం గాణ భవిష్యత్‌కు మేలుచేసేవిగా ఉన్నాయ న్నారు. తొమ్మిదిన్నరేళ్ళ బిఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు, ప్రత్యేకించి ప్రత్యేకరాష్ట్రం కల సాకారమైతే మా బతుకులు బాగుపడతాయని ఆశించిన విద్యార్థులు, యువతకు, నిరుద్యోగులకు తీవ్ర నిరాశే మిగిలిందన్నారు. యువత ఇప్పటికైనా రాష్ట్రభవి ష్యత్‌పై ఆలోచనలు చేయాలని కోరారు. ఈసమా వేశంలో యూత్ అధ్యక్షులు తూమాటి నవీన్‌రెడ్డి, అద్దంకి రవికుమార్, దారాబాలరాజు, పులి బండ్లచిట్టి బాబు,బిట్ర ఉద్దండు, వెంకటేశ్వరరెడ్డి, ఆళ్ళకృష్ణ, బాజీ,ఆదిమూలంశ్రీను ఉన్నారు.




# గీత కార్మికుడికి ఆర్థిక సహాయం



*ఎర్రుపాలెం, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం మండలం అయ్యావారిగూడెం గ్రామానికి చెందిన ఆరేపల్లి రామారావు అనే గీత కార్మికుడు ఇటీవల తాటి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు జారిపడి మరణించారు. ఈ విషయం తెలంగాణ గౌడ్ సంఘం న్యూస్ ఛానల్ ద్వారా తెలుసుకున్న ఖమ్మం జాగృతి హస్పిటల్ అధినేత జాగృతి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కే.రాజశేఖర్‌గౌడ్ శుక్రవారం అయ్యావారిగూడెంకి వచ్చి మరణించిన వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారి ట్రస్ట్ ద్వారా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం ద్వారా గీత వృత్తిదారులకు అందజేస్తున్న ప్రమాద భీమా అందేటట్లు అదికారులతో మాట్లాడి సహాయం చేస్తామన్నారు. పేద గౌడ్ కులస్తులకు ఖమ్మంలో ఉన్న వారి జాగృతి హస్పిటల్ ద్వారా తక్కువ ఖర్చులతో వైద్యం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసుగాని నరసింహాగౌడ్, కేసుగాని వెంకట్‌గౌడ్, సంపేట వాసుగౌడ్, ఖమ్మం జిల్లా తెలంగాణ గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ నరసింహారావు, ఉపాధ్యక్షులు వంగూరి గోపి, మధిర మండల అధ్యక్షులు యార్లగడ్డ రమేష్, ఎర్రుపాలెం టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పం.బీ.సాంబశివరావు, మండల మహిళా అధ్యక్షురాలు పులి శిరీష, భాస్కర్, దేవరకొండ, రవి, తదితరులు పాల్గొన్నారు.

# తహాశీల్దార్‌ను నిలదీసిన రైతులు
## వారసత్వ భూములను ఒక్కనికి ఏలా పట్టాచేస్తారని వాగ్వివాదం



*నర్సింహులపేట, మే 12, ప్రభాతవార్త*

వారసత్వంగా తనకు రావల్సిన వాటాను తన సహోదరుడు రాజకీయ పలుకబడిని ఉపయోగించుకని అధికారరులతో కుమ్మకై, మా అనుమతి లేకుండానే ఏలా రిజిస్టేషన్ చేస్తారని రైతు తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ వివేక్‌ను నలిదీశారు. బాదిత రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని వస్త్రాం తండాకు చెందిన జాటోతు హాద్యాకు 3 కుమారులు,పెద్ద కుమారుడు దళపతి, రెండవ కుమారుడు సీతరాం, మూడవ కుమారుడు రవిలు ఉన్నారు. తండ్రికి 6ఎకరాల భూమి ఉంది. అందులో ఓ కుమారుడు సీతరాం నాయక్ వస్రాం తండ సర్పంచ్‌గా ఉన్నాడు.ఇటీవల కాలంలో సీతరాం మనువడు అఖిల్‌కు 4.32 ఎకరాలు కార్యాలయానికి రాకున్నా తండ్రి ఇంటి వద్దనే గిఫ్ట రిజిస్టేషన్ చేయించుకున్నాడు. రిజిస్టేషన్ అనంతరం 5గుంటల భూమి వేరే వారికి అమ్మేసుకున్నాడు.పెద్ద కుమారడు దళపతి తన తండ్రికి తలా రెండు ఎకారలు పంచుకుంటున్నామని మాయ మాటలు చెప్పి తనకు తెలియకుండానే పట్టాచేశారని, ఈ విషయంపై కోర్టులో కేసువేశామని,జిల్లా కలెక్టర్‌కు గ్రివెన్‌సెల్ ఫిర్యాదు చేసినప్పటికి ఉన్నతాధికారుల చర్యలు లేకపోవడంతో పట్టాను రద్దుచేయాలని తహాశీల్దార్‌ను నిలదీసినట్లు తెలిపారు. గిఫ్ట రిజిస్టేషన్‌ను తండ్రి అనుమతితోనే చేశామని స్థానిక తహాశీల్దార్ వివేక్ తెలుపుతన్నారు.




# పల్లాను కలిసిన కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు

ఎడ్యుకేషన్ కేయూ, మే12 (ప్రభాతవార్త :

కేయూలో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేసే అసిస్టెంట్ ప్రొఫెసర్లు శుక్రవారం నాగూర్ల వెంకటేశ్వర్లు కుమారుడి వివాహం సందర్భంగా సత్యసాయి కన్వెన్షన్ హాల్‌కు విచ్చేసిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని యూనివర్సిటీలో పనిచేసే కాంట్రాక్టు అధ్యాపకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు అధ్యాపకులందరిని జెఎల్, డీఎల్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసిన విధంగానే మమ్ముల్ని కూడా రెగ్యులరైజ్ చేయాలని, ఇరవై ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్నామని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ ఎన్ఇటి, ఎస్ఈటి, పీహెచ్‌డి అర్హతలు కలిగి ఉండికూడా తమకు రెగ్యులరైజ్ చేయలేదన్నారు. ఇందుకు పల్లాస్పందించి అధ్యాపక ప్రతినిధులను కలిసి చర్చించి రెగ్యులరైజ్ అయ్యేవిధంగా సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డా. పి. కరుణాకర్‌రావు, డా. శ్రీధర్‌కుమార్ లోథ్, డా. చిర్రరాజు,



డా. మాదాసి కనకయ్య, డా. సాధురాజేష్, డా. బి. సతీష్, డా. ఫిరోజ్, డా. లింగయ్య, డా. సదాశివ్, అరూరి సూర్యం నాగయ్య, శ్రీనివాస్, పుల్లారమేష్, సునీత, మధుకర్‌రావు పాల్గొన్నారు.

- కెప్టెన్ లక్ష్మీకాంతరావుకు వినతి..: తెలంగాణ రాష్ట్రంలో 12యూనివర్శిటీలలో కాంట్రాక్టు అధ్యాపకులు 1335మంది పనిచేస్తున్నారని, వారిని రెగ్యులరైజ్ చేయాలని మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావుకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ నాగయ్య, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కల్లాల్లో ధాన్యం ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలి

ములకలపల్లి, మే 12 (ప్రభాతవార్త :



కల్లాల్లో ఉన్న ధాన్యం ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయనసందర్శించి మాట్లాడారు. అకాల వర్షాలకు తగిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారని ఆరోపించారు. ధాన్యం కొన్ని రోజులుగా వరి కల్లాల్లోనే ఉన్నా ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. దళారులు ఇదే అదునుగా తీసుకుని రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని క్వింటా రూ.1700 కొనుగోలు చేస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైతులను మోసం చేస్తే సహించబోమన్నారు. దళారీ దోపిడీదారులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ వెంకన్న, పువ్వాల పవిత్రన్, మల్లయ్య, శ్రీను, నర్సమ్మ, మంగమ్మ, చిట్టెమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన దివ్యాంగ సంక్షేమాధికారిగా సబిత

కొత్తగూడెం టౌన్, మే 12 - (ప్రభాతవార్త:



జిల్లా నూతన దివ్యాంగ సంక్షేమాధికారిగా సబిత బాధ్యతలు చేపట్టిన సందర్భంగా టీవీపీఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. టీవీపీఎస్ ఆధ్వర్యంలో గుండపనేని సతీష్ ఆధ్వర్యంలో ఆమెకు శాలువ కప్పి పుష్పగుచ్చాలు అందించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 25 వేల మంది దివ్యాంగులు ఉన్నారని, విద్య, వైద్యం, ఉపాధిలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. డీడబ్ల్యూవో సబిత మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి మార్గాలు చూపిదానదమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటి నాగేశ్వరరావు, సున్నం కరుణాకర్‌లు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పర్ణశాల, మే 12, (ప్రభాతవార్త

మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పర్ణశాల మండల కేంద్రంలో పాత ఎస్సీ కాలనీలో డ్రైడే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్‌మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వాడాలని, హౌస్లూ ఉంటే వెంటనే పూడ్చేయాలన్నారు. కార్యదర్శి రఘు, ఏఎన్ఎం హేమలత, ఫీల్డ్ అసిస్టెంట్ లింగమూర్తి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బుర్ర రాములుసార్ వర్ధంతి యాదిసభను విజయవంతం చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, మే12 (ప్రభాతవార్త :



కేయూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యు) ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వరంగల్ నగర అధ్యక్షులు రంజిత్, కాకతీయ యూనివర్శిటీ కార్యదర్శి కామగోని శ్రావణ్‌లు మాట్లాడుతూ కేయూ అర్థశాస్త్ర అధ్యాపకులు మానవ హక్కులకోసం నిరంతరం పరితపించి తమ తుదిశ్వాస వరకు బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాటం చేసిన ప్రొ. బుర్ర రాములుసార్ 12వ వర్ధంతి యాదిసభను ఈనెల 14వ తేదీన యూనివర్సిటీలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి బుర్రరాములు సార్ తమ్ముడు ఎన్‌సీఈఆర్‌టీ అధ్యాపకులు బుర్ర రమేష్ ముఖ్యులుగా హాజరవుతారన్నారు. వర్ధంతి సభకు సార్ సమకాలీకులు, మేధావులు, సామాజిక పోరుహక్కుల కార్యకర్తలు, కవులు, రచయితలు, విద్యార్థులు, విద్యార్థిసంఘాల ప్రతినిధులు, అధికసంఖ్యలో పాల్గొని బుర్ర రాములు సార్ యాది సభను విజయవంతం చేయాలని వారు అన్నారు. కార్యక్రమంలో సందీప్‌రాజు, వంశీ, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్గో సేవలు సద్వినియోగం చేసుకోవాలి

రాయపర్తి, మే 12, (ప్రభాతవార్త

వినియోగదారులు టిఎస్‌ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఖమ్మం జిల్లాల ఏటీఎం వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో టిఎస్‌ఆర్‌టిసిటీ లాజిస్టిక్ (కార్గో) సెంటర్‌ను నిర్వాహకుడు ఐత సంపత్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ లాజిస్టిక్స్ (కార్గో) అతి తక్కువ ధరకు, వేగంగా భద్రంగా మీ యొక్క



పార్సెల్‌ను మీరు కోరుకున్న గమ్యస్థానానికి చేరవేస్తున్నామనీ అన్నారు. ఈ అవకాశాన్ని రాయపర్తి మండల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కొరకు ఏజెంట్ ఐత సంపత్ 9963941016 డిఎమ్‌ఈ చైతన్య కుమార్ 9154298766 తొర్రూర్ డిపో గారిని సంప్రదించాలని కోరారు.

### యువ సంఘర్షణ సభ-హైదరాబాద్

# యూత్ డిక్లరేషన్‌కు యువకులు మద్దతు ఇవ్వాలి

**-తెలుసుకో యువత- మన ప్రభుత్వం వచ్చాక నీదే భవిత**

రాయపర్తి, మే 12, (ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువ ఉన్నందున ఏఐసీసీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ హైదరాబాద్ యూత్ సంఘర్షణ సభ నిర్వహించినారు. ఆ సభలో యువతకు భరోసా కల్పిస్తూ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ చేయడం జరిగిందను ఇట్టి యూత్ డిక్లరేషన్ రాయపర్తి మండలంలోని యువతీ యువకులు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. డిక్లరేషన్ వివరాలు 1. అమరుల ఉద్యమకారుల త్యాగాల గుర్తింపు.. తెలంగాణ తొలి మలి దేశ ఉద్యమంలో ప్రాణాలర్పించిన యువతీ యువకులను ఉద్యమ అమరవీరులుగా



గుర్తించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం లేదా 25000 నెలవారి గౌరవ పెన్షన్ ఇవ్వగలము అదేవిధంగా ఉద్యమంలో పాల్గొన్న యువతీ యువకులపై కేసులు వ్యక్తంతో పాటు జూన్ 2వ తేదీన తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు అందజేత 2. పారదర్శక ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు.. ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలోనే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ అదేవిధంగా జూన్ 2 నాటికి ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకటించి 17 లోపు నియామకాలు పూర్తి ప్రత్యేక చట్టంతో టీఎస్‌పీఎస్సీని రక్షణ చేసి యుపిఎస్సీ తరహా పునరుద్ధరణ చేయబడును. 3. నిరుద్యోగ నిర్మూలన.. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు సెంట్రల్ లైబ్రరీ ఆన్లైన్ రిజిస్టర్ పోస్ట్ పోర్టల్ ఏర్పాటు చేసి ఏడు జోన్లు ఎంప్లాయ్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హమ్య నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరికొండ కృష్ణారెడ్డి, కమల్ సింగ్, మహేందర్ రెడ్డి, నరసింహ, బైరి వెంకటరాజ్యం, రాయపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ రమేష్, గటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహా రామ్మూర్తి, దేవేందర్, శ్రీనివాసులు, రాజు, భిక్షపతి, రామ, వెంకట్, ఎండీ మైను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో అణిచివేతకు గురవుతున్న ఓబీసీలు



కొత్తగూడెం టౌన్, మే 12 - ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ఓబీసీలు విద్యా, రాజకీయాలు వ్యాపారాలతో సహా అన్ని రంగాల్లో అణగదొక్కబడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. దేశవ్యాప్తంగా 55 శాతం ఉన్నటువంటి ఓబీసీలు, బీసీ నాయకుడు దేశానికి ప్రధాని అయితే మోడీ సారధ్యంలో దేశం అభివృద్ధి పథంలో పోతుంది అంటే అట్టడుగుకి పోయి అన్ని ప్రైవేటీకరణ అవుతున్నాయని, ముఖ్యంగా ఓబీసీల గురించి చర్చించుకుంటే ఓబీసీల రాజకీయ, సామాజిక అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతుందని అన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏరానపరటు చేయాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభలో 50 శాతం రిజర్వేషన్ కలినపంచాలని కోరారు. ఎన్నికల ముందు సబినసడీ రుణాలు ఇస్తామని ప్రకటిసూనతనే ఉంటారు. నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా కొత్త రుణాల కోసం నోటిఫికేషన్లు ఇవ్వడం పాపం మర్చిపోతారు. ధరఖాస్తు చేసుకోవడానికి లక్షల మంది ఎదురుచూస్తే ఇది పాలకువ వైఖరి అని చెప్పుకోవాలంఏట ఓబీసీలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, శ్రీలక్ష్మీ, శారద, రాజేశ్వరి పాల్గొన్నారు.




## కిక్‌బాక్సింగ్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీసాయి ఉదయ్



కొత్తగూడెం స్పోర్ట్స్, మే 12 - ప్రభాతవార్త: కిక్‌బాక్సింగ్ యూత్ మెన్ సెలక్షన్స్ స్టేట్ మీట్ ఈ నెల 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరగనుంది. 51 - 54 కేజీల విభాగంలో జిల్లాకు చెందని కేతా శ్రీసాయి ఉదయ్ ఈ పోటీల్లో పాల్గొనున్నాడు. కోచ్ సత్యబాబు వద్ద ఉదయ్ శిక్షణ పొందుతున్నాడు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



చంద్రుగొండ, మే 12 - ప్రభాతవార్త: మండలంలోని చంద్రుగొండ 33/11 కేవీ ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ ఎంఎల్ నరసింహారావు తెలిపారు. మండలంలోని చంద్రుగొండ, అయ్యన్నపాలెం, దామరచర్ల, తిప్పనపల్లి, సత్యనారాయణపురం, దుబ్బతండా, రావికంపాడు, బాలికుంట, బెండాలపాడు, గుర్రాయిగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**- చంద్రుగొండ ఎంపీపీ బానోత్ పార్వతి**




చంద్రుగొండ, మే 12 - ప్రభాతవార్త: వేసవిలో గ్రామాల్లో మంచినీటి సమస్యలు తలెత్తకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ బానోత్ పార్వతి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. వేసవిలో రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలన్నారు. గొర్రెలు రెండో విడతగా 8 సొసైటీలకు గాను 584 మంది లబ్దిదారులు ఎంపిక గుర్తించడం జరిగిందన్నారు. వచ్చే నెలలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం మొదలవుతుందని, ఉపాధి హామీ పథకంలో గత ఏడాది కంటే ఈ ఏడాది కూలీల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడుతుందని, ఈ మార్పు మంచిది కాదని, కూలీలు ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటుహక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ రసూల్, వైస్ ఎంపీపీ నరుకుళ్ల సత్యనారాయణ, ఎంపీటీసీలు దారా బాబు, గుగులోత్ మీనా, బొర్రా లలిత, అధికారులు పాల్గొన్నారు.

## సీఎంకప్ మండల స్థాయి క్రీడా పోటీలు



జూలూరుపాడు, మే 12 - ప్రభాతవార్త: సీఎం కప్ 2023 మండల స్థాయి క్రీడా పోటీలు జూలూరుపాడు మండలంలో ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించనున్నటులన ఎంపీడీవో తెలిపారు. జిల్లా సీఎం కప్ కీడ్రలు స్థానిక జెడ్పీఎస్ఎస్ జూలూరుపాడులో నిర్వహించబడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో వివిధ క్రీడలకు సంబంధించిన వివరాలు కబడీనడ ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, రన్నింగ్, హాండ్రెడ్ మీటర్స్, 400 మీటర్లు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి ఉన్న 15 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతీ యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని చెప్పారు. వయస్సు నిర్ధారణకై ఆధార్ కార్డుని తీసుకొని రావాలని సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో, ఎంఈవో కార్యాలయంలో ఈ నెల 13, 14 తేదీల్లో సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని, మరింత సమాచారం కోసం జూలూరుపాడు పీడీ 8886170444 నంబర్‌ను సంపద్రించాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్, ఏఎస్సై, ఎంఈవోలు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కుమారులకు సన్మానం



పాల్వంచ, మే 12 - ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ర్యాంకులు సాధించిన కేటీపీఎస్ 5,6 దశల ఆర్టిజన్ల పిల్లలను కేటీపీఎస్ 5,6 దశల సీఈ ఎం.ప్రభాకర్‌రావు సన్మానించారు. ఆర్టిజన్లు కడారి లింగయ్య చిన్న కుమారుడు కడారి వరుణ్ ఇంటర్‌లో 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు సాధించాడు. ఆర్టిజన్ పగడాల పరమేష్ కుమారుడు సాయిమనోజ్ ఇంటర్ ఎంపీసీలో 465 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించాడు. వీరిని ఆయన ప్రత్యేకంగా అభినందించి శాలువ కప్పి సత్కరించారు. ఏఈలు వెంకటేశ్వర్లు, ఏడీఈ సౌజన్య, భాగం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబాను దర్శించుకున్న ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం, మే 12 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు ప్యూన్‌బస్తీలో ఉన్న శ్రీశ్రీశ్రీ సుందర షిరిడీ సాయిబాబా ఆలయం 12వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కొండ స్వామి, పిల్లి కుమార్, తలుగు అశోక్, అరుణ్, మున్నా, ఈశ్వర్, సందీప్ యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు పాపారావు, మందా వెంకట్, సురేష్, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు పాల్గొన్నారు.

## సాయిబాబా పుష్కర వార్షికోత్సవంలో పాల్గొన్న ఎడవల్లి

కొత్తగూడెం టౌన్, మే 12 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని ప్యూన్‌బస్తీలో ఉన్న శ్రీశ్రీశ్రీ సుందర షిరిడీ సాయిబాబా పుష్కర వార్షికోత్సవ మహోత్సవంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, చంద్రగిరి సత్యనారాయణ, బి.సురేష్, వెంకట్, రాజమౌళి, హరిగోపాల్, పాపారావు, రాజేశ్వరరావులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన జెడ్పీ సీఈవో విద్యాలత



చుంచుపల్లి, మే 12 - ప్రభాతవార్త: శుక్రవారం పురస్కరించుకొని ఫ్రైడే డ్రైడేలో భాగంగా జెడ్పీ సీఈవో, మండల ప్రత్యేక అధికారిణి మెరుగు విదానయలత పర్యటించారు. మండలంలోని రుద్రంపూర్, గౌతంపూర్ పంచాయతీల్లో పర్యటించి పలు సూచనలు చేశారు. గౌతంపూర్ పంచాయతీలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసేందుకు, గోవర్ధనగిరి బయోగ్యాస్ ప్లాంట్ యూనిట్ కోసం స్థల పరిశీలన చేశారు. అదే విధంగా డంప్ షెడ్ లో సిగ్రిగేషన్ జరిగే విధంగా సేంద్రీయ ఎరువు తయారు చేసే విధానం పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. తదుపరి రుద్రంపూర్ పంచాయతీలోని నర్సరీని సందర్శించి నర్సరీలో కోతుల వల్ల చినిగిపోయిన షెడ్‌నెట్ సరి చేయాలని, విత్తనాలు మొలకెత్తని బ్యాగుల్లో కొత్త విత్తనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.మంగమ్మ, ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పనిభారం పెరిగింది... పై అధికారులు అవమానిస్తున్నారు...

**- పనిచేస్తావా లేక మానేస్తావా...**

**అంటూ హేళన చేస్తున్న అధికారులు**

**- ముందు నుయ్యి వెనుక గొయ్యిలా**

**ఓ ఫీల్డ్ అసిస్టెంట్ ఆవేదన**



*చంద్రుగొండ, మే 11 - ప్రభాతవార్త:*

మండలంలో కొన్ని నెలల నుంచి విధుల్లో చేరిన ఫీల్డ్ అసిస్టెంట్‌లపై పనిభారం పెరిగింది. పై అధికారులు వారి మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడుతున్నారంటూ మీడియా ముందు తన బాధను వెల్లబోసుకున్న ఘటనపై వార్తా ప్రత్యేక కథనం. వివరాల్లోకి వెళ్తే... చంద్రుగొండ మండలంలోని ఉమ్మడి గానుగపాడు పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ తనపై పనిభారం పెరిగిందని, మరో ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పాటు చేయాలని పై అధికారులకు వేడుకున్నాడు. అధికారులు పట్టించుకోకపోగా ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తావా లేక మానేస్తావా అంటూ తన మనోభావాలు దెబ్బతీసేలా హేళనగా మాట్లాడుతున్నారని మీడియా ముందు తన



బాధను వెల్లబోసుకున్నారు. ఉమ్మడి పంచాయతీలుగా ఉన్న గానుగపాడు మరో రెండు గ్రామ పంచాయతీలుగా విడిపోయి నూతన పంచాయతీలుగా మంగయ్య బంజర్, రేపల్లెవాడ గ్రామ పంచాయతీలుగా వేరుపడ్డాయి. ప్రస్తుతం రేపల్లెవాడ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న తనను మిగిలిన గానుగపాడు, మంగయ్యబంజర పంచాయతీల్లో కూడా ఫీల్డ్ అసిస్టెంట్‌లుగా విధులు నిర్వహించాలంటే పనిభారం పెరిగిందని తెలిపారు. రోజు పది కిలోమీటర్లు మూడు పంచాయతీలు తిరుగుతూ గ్రామాల్లో జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనులు చేయించడం కష్టతరంగా మారుతుంది అన్నారు. పనులు చేయించకపోతే ఉద్యోగం ఊడిపోతుందని సూటుపోటి మాటలతో అధికారులు మాట్లాడుతున్నారు. తమ పోస్టును కాపాడుకోవడానికి ఉపాధి పని చేస్తున్న కూలీలకు న్యాయం చేయలేకపోతున్నామని తెలిపారు. ఈ మూడు పంచాయతీల్లో రోజుకు 700 నుంచి వెయ్యి మందికి పైగా ఉపాధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. వారి పనులు పరిశీలించాలి వారి పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. వారి బిల్లులు కంప్యూటర్‌లు ఎక్కించి కూలీలకు డబ్బులు అందించేలా ఉపాధి పని చేస్తున్న ప్రతీ ఒక్కరి డేటా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఇలా ప్రతీరోజు మూడు గ్రామ పంచాయతీల్లో తిరుగుతూ ఉపాధి పనులు చేయించడం సాధ్యపడటం లేదంటూ తెలిపారు. అధికారులు మాత్రం ఏమీ చేస్తావు నాకు తెలియదు పనిచేస్తావా లేక పనుల నుంచి తప్పుకుంటావా అంటూ సూటిపోటి మాటలతో చిత్రహింసలకు గురి చేస్తున్నట్లు కన్నీటి పర్యంతమయ్యారు. దీనికి తోడు ఈ మూడు గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు ముగ్గురు వారి ఉద్యోగాలు క్రమ బద్ధీకరణ కోసం సమ్మె బాటలో ఉండటం వల్ల మరింత కష్టతరంగా మారిందని అన్నారు. కావున మరో ఫీల్డ్ అసిస్టెంట్‌ని ఏర్పాటు చేయాలని వేడుకున్నారు. ఇప్పటికే 7 వారాలు గడిచిన డబ్బులు రావడం లేదని కూలీలు నిలదీస్తున్నారు. ఒక్కడే ఉండటం వల్ల ఉపాధి పనికి ఏడు గంటలకు వచ్చి పని ముగించుకొని ఆన్‌లైన్ చేసుకొని ఇంటికి వెళ్లే వరకు ఇక్కడే మద్యాహ్నాం 12 గంటలు అవుతుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. మరో ఫీల్డ్‌అసిస్టెంట్‌ని ఏర్పాటు చేస్తే అందరికీ మంచి జరిగిందని తెలిపారు. గతంలో ఉపాధి కూలీలు డబ్బులు ఒక్కొక్కరికి ఆరు నుంచి ఏడు వారాలు డబ్బులు రావాలని తెలిపారు. డబ్బులు రావడం లేదని పనులకు రావడం మానేస్తే గ్రామంలోనే మైకులతో పాటింపు చేసూనత వంద రోజులు పనికి రాకపోతే వారి జాబ్‌కార్డులు రదునద చేస్తాం అని రేషన్, కరెంట్ కట్ చేస్తామంటూ అప్పటి ఎంపీడీవో అన్నపూర్ణమ్మ చాటింపు వేయించారు. ఏడు వారాలు గడిచినా డబ్బులు రావడం లేదని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వారం రోజుల్లో ఉపాధి కూలీలు డబ్బులు చెల్లించకపోతే కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

**- పనిభారం పెరిగింది : ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్**



మూడు గ్రామ పంచాయతీలకు ఒక్కడినే ఫీల్డ్ అసిస్టెంట్ కావడం వల్ల తనపై పనిభారం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు గ్రామ పంచాయతీల్లో రోజుకు దాదాపు వెయ్యి మంది ఉపాధి కూలీలు పనులు చేస్తున్నారు. వారందరి పేర్లు ఆన్‌లైన్ నమోదు చేయాలి. వారు పనిచేస్తున్న ప్రాంతాలను పరిశీలించి సరైన నివేదిక ఉన్నతాధికారులకు పంపించకపోతే తనపై శాఖాపరమైన చర్యలు తీసుకోబడుతుందని, కావున ప్రతీరోజు మూడు పంచాయతీల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించాలంటే సుమారు పది కిలో మీటర్లు తిరగాల్సి వస్తుందని అన్నారు. ఇలా తిరిగి చేయడం కష్టంగా ఉందంటూ మరో ఫీల్డ్ అసిస్టెంట్‌ని ఏర్పాటు చేయాలని పై అధికారులను కోరితే పనిచేపిస్తావా లేక తప్పుకుంటావా హేళనగా మాట్లాడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ మూడు పంచాయతీలపై మరో ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పాటు చేయాలని వేడుకున్నాడు.

**- మా డబ్బులకు భరోసా అన్న అన్నపూర్ణమ్మ ఎక్కడ : ఉపాధికూలీ**

అమ్మ అన్నపూర్ణమ్మ ఎక్కడమ్మ పనులకు రాకపోతే జాబ్‌కార్డు తీసేస్తామంటు చాటింపు చేయించావు. తీరా పనులు చేస్తే మీ డబ్బులకు నాది భరోసా అంటూ ప్రకటన చేశావు. ఇప్పటికే 7 వారాలు గడిచాయమ్మ ఇంత వరకు డబ్బులు రాకపాయే మీరు లేకపోయే. ఇప్పుడు మేము ఎవరిని అడగాలి అన్నపూర్ణమ్మ అంటూనే ఇప్పుడున్న అమ్మకు జర రికమండేషన్ చేసినైనా మా డబ్బులు ఇప్పించగలరని వేడుకుంటున్నా అన్నపూర్ణమ్మ.

**- ఒక్కడే ఫీల్డ్ అసిస్టెంట్ కావడం వల్ల పనిభారం పెరిగింది : ఉపాధి కూలీ**



మూడు గ్రామ పంచాయతీలకు ఒక్కడే ఫీల్డ్ అసిస్టెంట్ కావడం వల్ల ఆయనకు పని భారంతో పాటు మాకు సమయం వృదా అవుతుందని అన్నారు. ఉదయం ఏడు గంటలకు ఉపాధి పనులు కొస్తే పని ముగించుకొని తమ పేర్లు ఆన్‌లైన్ చేసుకొని వెళ్లే వరకు 12 గంటలు అవుతుందని, దీనివల్ల ఎండలోనే గంటలు కొద్ది వేచి ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**- ఏపీఓ వివరణ కోరగా...**

మూడు గ్రామ పంచాయతీలకు ఒక్కడే ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నాడు. అతనిపై పనిభాగం పెరిగిన మాట వాస్తవం. కొత్తగా ఫీల్డ్ అసిస్టెంట్ పెట్టుకునేందుకు అవకాశం లునందున కొంచెం కష్టమైనా చేయాల్సి వస్తుందన్నారు. అందులోనే భాగంగానే ఉమ్మడి గ్రామ పంచాయతీగా గానుగపాడు ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ గానుగపాడు, మంగయ్యబంజర్ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులు పరిశీలించడం కొంత కష్టమైనా చేయాల్సి వస్తుందన్నారు. ఫోన్‌కు స్పందించకపోవడంతో పనిచేస్తావా మానేస్తావా అన్నానే తప్ప వేరే విధంగా మాట్లాడలేదని త్వరలో ప్రత్యామ్నాయంగా ప్రయత్నం చేస్తామని వివరణ ఇచ్చారు.

# సిబిఎస్ఇ ఇంటర్మీడియట్ ఫలితాల్లో "హార్వెస్ట్" విద్యార్థుల ప్రభంజనం

*ఖమ్మం విద్యా విభాగం, మే 12, ప్రభాతవార్త:*

సెంట్రల్ బోర్డు సెకండరీ ఎడ్యుకేషన్ వారు దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు తిరుగులేని విజయాలు సాధించి ప్రభంజనం సృష్టించారని హార్వెస్ట్ విద్యా సంస్థల యాజమాన్యం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2022-23 విద్యా సంవత్సరానికి గాను సి.బి.ఎస్.ఇ బోర్డు ఫిబ్రవరిలో నిర్వహించిన 12వ తరపబ్లిక్ పరీక్షలలో తమ కళాశాల నుంచి 250 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు త ఎలిపారు. తమ విద్యార్థి 483/500 మార్కులు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. అక్షర సంక్రాంతి 475/500 మార్కులు, పి.లతాశ్రీ 469/500 మార్కులు, జె. జ్యోతిక 469/500మార్కులు, పి. శివలాస్య



467/500 మార్కులు, తనుష్క పఠాని 465/500, ఉదారపు మోహన్ సాయి 464/500 మార్కులు, వివి.గాయత్రి కృష్ణ 464/500, ఎ. త్రినాథ్ 463/500, సిహెచ్. షన్ముఖనిరూప్ 462/500 మార్కుకలు సాధించారని వివరించారు. వివిధ గ్రూప్‌లలో సబ్జెక్టుల వారిగా ఇంగ్లీష్‌లో 97, గణితంలో 97, భౌతిక ధశాస్త్రంలో 95, రసాయన శాస్త్రంలో 98, బయాలజీ 98, అగ్రికల్చర్ 96, హిస్టరీలో 98, పొలికల్ సైన్స్‌లో 100/100 ,ఎకనామిక్స్ లో 97, కంప్యూటర్ సైన్స్‌లో 95, బిజినెస్ స్టడీస్‌లో 98 మార్కులు సాధించినందుక విద్యార్థులను అభనందించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యా సంస్థల కరస్పాండెంట్. రవికాంత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతిరెడ్డిలు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన కోసం ప్రోత్సాహం

## జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్





ఖమ్మం, మే 12, ప్రభాతవార్త:

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాలుగా ప్రోత్సాహం అందిస్తున్నాయని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ అన్నారు. ప్రధాన సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం - తయారీ సంస్థలు క్రమబద్దీకరణ క్రింద జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన కోసం ప్రభుత్వాలు వివిధ పథకాల క్రింద అందిస్తున్న తోడ్పాటు గురించి ఈ సందర్భంగా ఔత్సాహికులకు అధికారులు అవగాహన కల్పించారు. బ్యాంకుల నుండి సబ్సిడి రుణాలు పొందేందుకు కనీస అర్హతలు, విధి విధానాలు గురించి తెలిపారు. సూక్ష్మ పరిశ్రమల స్థాపన కోసం ఉపయుక్తంగా నిలిచే అధునాతన యంత్రం పరికరాల గురించి ఈ ప్రదర్శనలో ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత ప్రాంతమైనందున జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం 35 శాతం సబ్సిడితో కూడిన రుణాన్ని మంజూరు చేస్తుందన్నారు. ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించేలా ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల క్రింద తోడ్పాటును అందిస్తున్నాయని అన్నారు. ఔత్సాహికులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని పరిశ్రమలను విరివిగా ఏర్పాటు చేసినట్లయితే అనేక మందికి ఉపాధి అవకాశాలుంటాయన్నారు. ప్రజలు కూడా ఆహార ఉత్పత్తులు, వారి అవసరాలకు సరిపడ అందుబాటులోకి వస్తాయన్నారు. స్వయం సహాక సంఘాలు ఆర్థికంగా బలపడ్డప్పటికీ , ఒక స్థిర వ్యాపారంలా కాకుండా రెగ్యులర్ ఖర్చులకు వినియోగిం అభివృద్ధి చెందాలన్నారు. స్వయం సహాయక సంఘాలు డ్రోన్స్, హార్వెస్టర్ తదితరాలు ఇవ్వాలన్నారు. మినీ రైస్ మిల్, దాల్ మిల్, కారంపొడి, తయారీ ఇలా చాలా రకాల యూనిట్లు ఉన్నట్లు ఆయా ప్రాంతాలను బట్టి ఆ ప్రాంతాలలో దొరికే ముడి వనరులను బట్టి యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. లబ్దిదారుడికి రూ. 16 లక్షల వరకు అవకాశం ఉన్నట్లు గ్రూప్‌లుగా ర. 4 కోట్ల వరకు అవకాశం ఉందని తెలిపారు. వినూత్నంగా ఆలోచించాలని, యూనిట్ విజయవంతంగా ఉండేలా కార్యచరణ చేయాలని డిమాండ్ ఉన్న యూనిట్లకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. చైనా నుంచి ఇక్కడకు వచ్చి మిరప ఫ్యాక్టరీల ఏర్పాటు చేస్తున్నారని, మనమే ఎందుకు ఏర్పాటు చేసుకోకూడదని ఆయన అన్నారు. సాంకేతిక సహకారాన్ని అధికారులు అందిస్తారని తెలిపారు. మామిడి పండ్ల పల్ప్, రసం తయారు చేయవచ్చని ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు పెట్టుబడి కలిసొస్తుందని ఆయన తెలిపారు. దీంతో సంఘాలకు, రైతులకు లాభం చేకూరుతుందన్నారు. ఈ దిశగా గ్రూప్‌లతో చర్చలు పెట్టాలని, యంత్రాల సరఫరాదారుల ఫోన్ నెంబర్లు తీసుకొని యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ అవకాశాన్ని ఔత్సాహిక ప్రారిశ్రామిక వేత్తలు సధ్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిశ్రమల జిఎంలు అజయ్ కుమార్, సీతారం, ఖమ్మం ఆర్డీఓ విద్యాచందన, భద్రాద్రి కొత్తగూడెం ఎల్డిఎం రాంరెడ్డి, రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ప్రతినిధి సంజీవ్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మా రాజేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

# క్రమబద్దీకరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

## క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన కలెక్టర్





ఖమ్మం, మే 12, ప్రభాతవార్త:

ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పరుచుకున్న వారికి జీవో 58,58 ద్వారా ప్రభుత్వం చేపట్టిన క్రమబద్ధీకణ ప్రక్రియను సధ్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఖమ్మం నగరంలోని జగ్జీవన్‌రామ్ నగర్‌లో పర్యటించి క్షేత్ర స్థాయిలో జివో 58, 59 ల అమలుపై తనిఖీలు చేశారు. జీవో 59 క్రింద దరఖాస్తు చేసి, ప్రభుత్వం నుంచి జారీ చేసిన డిమాండ్ చెల్లింపుపై అవగాహన కల్పించారు. దయానంద్, నర్సింహారావు, కృష్ణవేణి ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం మంచి అవకాశం ఇచ్చిందని, డిమాండ్ మొత్తం చెల్లించాలని మొదట వెంటనే మొదటి వాయిదా చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పరుకొని 2 జూన్ , 2020 నాటికి ఆక్రమణలో ఉన్నవారికి క్రమబద్ధీకణ చేసి పట్టాల పంపిణీకి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. జిల్లాలో జీవో 58 క్రింద 3,253, జీవో 59 క్రింద 2,559 దరఖాస్తులను ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ వకాశాన్ని సధ్వినియోగం చేసుకోవాలని , అక్రమణలో ఉన్న ప్రభుత్వ స్థలాలపై హక్కులు పొందాలని అన్నారు. కలెక్టర్ వీపి. గౌతమ్ వెంట ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్స్ సురభి, ఆర్డీవో రవీంధ్రనాథ్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, అధికారులు,తదితరులున్నారు.




# పూడికతీత పనులు ప్రారంభం

ఖమ్మం కార్పోరేషన్ ప్రభాతవార్త:




41వ డివిజన్ నందు రాబోయే వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ అభ్యర్ధన మేరకు రాష్ట్ర రవాణా శాఖమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ఆదేశానుసారం కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ సురభి స్పందించి పూడిక తీయుటకు నిధులు మంజూరు చేసారు. ఈ పూడిక పనులు డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, స్థానిక ప్రజలు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేటర్ డీఈ స్వరుపరాణి, వర్క్ ఇన్స్పెక్టర్ దాదే సతీష్, స్థానికులు సామినేని వెంకటయ్య, తాతా రాఘవయ్య, ఎడ్లపల్లి దామోదర్, లాయర్ శివకుమార్, ఆడిటర్ కవికుమార్, ఎడ్లపల్లి నవీన్‌కుమార్, కాంట్రాక్టర్ శ్రీధర్, శానటరి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు సాయికృష్ణ, అప్పారావు, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# సేవ పతకాలు అందుకున్న పోలీసులను అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



అత్యుత్తమ సేవలకు గాను రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా సేవ పతకాలను అందుకున్న ఖమ్మం ట్రాఫిక్ పోలీసులను కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ అభినందిం చారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సేవా పతకాలను ప్రకటించాయి. ఈ నేపధ్యంలో హైదరాబాదు రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖమ్మం జిల్లాకు పలువురు పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బందికి పతకాలు ప్రధానం చేశారు. ట్రాఫిక్ సిఐ అంజలితోపాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన మరో ముగ్గురు కూడా పోలీస్ సిబ్బందికి రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా పతకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పోలీస్ కమిషనర్‌ని కలిసిన వీరిని పోలీస్ కమిషనర్ అభినందించారు. సిఐ అంజలి ఉతిక్రిష్ణ సేవ పతకం, ఎస్సై వెంకటాచారి ఉత్తమ సేవ పతకం, అంత్రిక సురక్ష సేవ పతకం అందుకున్న వారిలో బీమ్ సింగ్ మహార్, కోటేశ్వరరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ రామోజీ రమేష్ పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

మండలంలో ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు గ్రామస్థాయి సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రేసులక్ష్మి అధ్యక్షతన మండల స్థాయి స్పోర్ట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ముత్యాలరావు మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలోని 18 నుండి 36 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువతీ, యువకులు గ్రామస్థాయి సీఎం కప్ క్రీడల్లో పాల్గొన వచ్చునని కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పురుషులకు ఫుడ్‌బాల్, అథ్లెటిక్స్, తదితర క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఈ నెల 15వ తేదీ ఉదయం 9 గంటలలోపు పేర్లు, టీముల వివరాలు తెలిపాలని ఆయన క్రీడాకారులకు విజ్ఞప్తి చేశారు పర్ణశాల పీఈటీ పూర్ణచందర్‌రావు 8309212683,9963102726, రేగుబల్లి పీఈటి జయ 9676962584 నెంబర్‌లకు టీం వివరాలను తెలియజేయాలని, క్రీడలు ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ సమావేశంలో దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య, ఎస్సై కేశవరావు, ఆర్.ఐ ఆదినారాయణ, లక్ష్మయ్య, పలువురు పీఈడీ, పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**రేగా నాయకత్వంలోనే గ్రామాల అభివృద్ధి**

**మళ్ళీ బీఆర్ఎస్‌దే అధికారం**

**స్థాయిని మించి మాట్లాడే నాయకులకు గుణపాఠం తప్పదు**

కరకగూడెం,ప్రభాతవార్త:



బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వల్లనే మళ్ళీ బీఆర్ఎస్‌పార్టీని ప్రజలు ఆదరిస్తారని అన్నారు.శుక్రవారం అనంతారం గ్రామంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల వద్దకు పరిపాలన తీసుకెళ్లిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్‌అని కొనియాడారు.రైతుల కోసం, రైతుబంధు, రైతుభీమ,పండించిన పంటలకు గిట్టుబాటుధర.వికలాంగులకు వృద్దులకు, వితంతువులు,చేనేత బీడి,గీత కార్మికులకు ఆసరాపింఛన్లు,పేదింటి కుటుంబాల యువతుల వివాహం కోసం కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్,గర్భిణులు,బాలింతలకు పౌష్టికాహారం అందించే ఆరోగ్యలక్ష్మి దాంతోపాటు మహిళల రక్షణ కొరకు షీటీమ్స్ ఏర్పాటు పేదరికం దిగువన ఉన్న కుటుంబాలకు ఆహార భద్రత ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు సన్నబియ్యం,పచ్చదనాన్ని పెంచేందుకు హరితహారం గ్రామీణ ప్రాంతాల నిర్మూలన కోసం పల్లె ప్రగతి,గ్రామాల్లో చెరువులను బాగు చేసేందుకు మన ఊరు మన చెరువు మిషన్ కాకతీయ,ప్రతీ ఇంటికి తాగునీటిని అందించే విధంగా మిషన్ భగీరథ,దళితుల ఆర్థిక అభివృద్ధికోసం దళితబంధు ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజాధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ఇలాంటి ప్రభుత్వంను ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. ఎన్నడు కూడా ప్రజల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలు గుర్తుకువస్తారా అని ప్రశ్నించారు.ప్రస్తుతం పినపాక నియోజక వర్గానికి వేల కోట్ల రూపాయలతో అంతర్గత రహదారులు, వంతెనలు,మట్టిరోడ్లను సీసీ రోడ్లుగా మార్చిన ఘనత రేగా కాంతారావుదేనని అన్నారు.పినపాక నియోజక వర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న రేగా కాంతారావు నాయకత్వంలోనే పల్లెల రూపు రేఖలు మారాయని అన్నారు.ఒకప్పుడు గ్రామాల్లోకి వెళ్లాలంటే చాలా అవస్థలు పడే పరిస్థితి ఉండేది.ప్రజల కష్టాలను స్వయంగా రేగానే చూసి నెరవేర్చారని పేర్కొన్నారు.ఎంతో కాలంగా తునికిఆకు సేకరించిన బోనస్ పొందని లబ్దిదారుల బాధలు నేరుగా ముఖ్యమంత్రి దృష్టికీసుకెళ్లి తునికాకు బోనస్ చెల్లించాలని పలుమార్లు ప్రస్తావించగా కేసీఆర్ స్పందించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 100 కోట్లు తీసుకొచ్చి తునికాకు సేకరించిన లబ్దిరులకు చెక్కులు అందజేసిన ఘనత రేగా కాంతారావుకే దక్కుతుందని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రేగా కాంతారావును మళ్లీ ప్రజలు ఆశీర్వదిస్తారని అన్నారు.అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న రేగా కాంతారావు గురించి పినపాక నియోజకవర్గ ఎల్లలు తెలియని కాంగ్రెస్,బీజేపీ నాయకులు మాట్లాడడం విడ్డురంగా ఉందని ఎద్దేవ చేశారు.ఇకపై క్రిందిస్థాయి నాయకులు తమ స్థాయిని మరచి మాట్లాడితే బీఆర్ఎస్‌పార్టీ చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బుడగం రాము,మండల నాయకులు కొంపెల్లి పెద్ద రామలింగం,భైరిశెట్టి చిరంజీవి,పాయం రాజబాబు,మెగలిపువ్వు సురేష్,నిట్ట ఏడుకొండలు,గుడ్ల రంజిత్ కుమార్,అత్తె ముకుంద,పసునూరి అంజయ్య,బత్తిని సీతయ్య,తాటి వెంగళరావు,కొలగాని పాపారావు,నిట్ట ప్రభాకర్,సిద్ది సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మణుగూరు క్రైమ్,మే 12 ప్రభాతవార్త:



మణుగూరు అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటుచేసుకొంది. కమలాపురం–చినరాయిగూడెం గ్రామాల మార్గమధ్యలో గల పెద్దవాగు బ్రిడ్జి క్రింద ఓ వ్యక్తి మృతదేహం గుర్తించి స్థానికులు మణుగూరు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న మణుగూరు సి.ఐ.ముత్యం రమేష్,ఎస్సై రాజ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని,ఘటన స్థలాని పరిశీలించారు. మృతుడు కంపెలా రవీంధర్‌గా(25) గుర్తించారు. కాగా రవీంధర్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గెలిచిన ఓడిన ప్రజల పక్షాన సిపిఐ నిరంతరం పోరాడుతోంది

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**

మణుగూరు రూరల్,మే 12 ప్రభాతవార్త:



గ్రామస్థాయిలో పార్టీని పటిష్ట పరచాలని గెలిచిన ఓడిన ప్రజల పక్షాన సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతోందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య అన్నారు. శుక్రవారం మణుగూరు పార్టీ కార్యాలయంలో ఎదారి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. సిపిఐ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని,బూత్ కమిటీలు ఏర్పాటు చేసి ఎక్కడ పార్టీ కమిటీలు వేయాలని తద్వారా పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి,సరెడ్డి పుల్లారెడ్డి,ఆర్ లక్ష్మీనారాయణ,మోహన్‌రావు,దుర్గ్యల సుధాకర్ రాంగోపాల్,తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులైన కుటుంబానికి సిమెంట్ రేకులు అందించిన సర్పంచ్

మణుగూరు రూరల్,మే 12 ప్రభాతవార్త:



మణుగూరు మండల కేంద్రం సాంబాయిగూడెం గ్రామ సర్పంచ్ కాయం తిరుపతమ్మ నిరాశ్రయులైన కుటుంబానికి అండగా నిలిచి సిమెంట్ రేకులు అందించి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. గురువారం సాయంత్రం గాలివాన భీభత్సం సృష్టించడంతో సాంబాయిగూడెం గ్రామపంచాయితీలో ఇండ్లు కోల్పోయిన నిరాశ్రయులైన కుటుంబాలకు సర్పంచ్ కాయం తిరుపతమ్మ ఇంటి నిర్మాణానికి సిమెంట్ రేకులు అందజేసి గొప్ప మనసు చాటుకున్నారు. తమ గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చిన ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు.

## సింగరేణి ఏరియా హాస్పిటల్ ఘనంగా అంతర్జాతీయ నర్స్ దినోత్సవ వేడుకలు

మణుగూరు రూరల్,మే 12 ప్రభాతవార్త:



మణుగూరు సింగరేణి పివి కాలనీ ఏరియా హాస్పిటల్‌లో అంతర్జాతీయ నర్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారిని మేరీకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. అమ్మజన్మనిస్తే వైద్యులు పునర్జన్మ నిస్తారని వైద్యుల సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ రోగి ఆరోగ్యవంతుడిగా త్వరగా కోలుకుంటార న్నారు. నర్స్ ఫ్లోరెన్స్ నైట్ ఏంగేల్ సేవలకు గుర్తుగా ప్రతి సంవత్సరం మే 12న అంతర్జాతీయ నర్స్‌డే జరుపుకుంటామన్నారు. కరోనా సమయంలో సైతం సేవలు అందించిన సింగరేణి వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ప్రాంతీయ వైద్యశాల వైద్యులు శేషగిరిరావు,రవికుమార్,వెంకట రమణయ్య,ఇన్నయ్య సులోచన,మణి,స్పందన సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా యాసంగి వరికోతలు

అశ్వాపురం,మే12,ప్రభాతవార్త:

మండలంలో యాసంగి వరికోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి .పాములపల్లి లిఫ్ట్ ఇరిగేషన్,చిన్నచిన్న చెరువులు కుంటలు,బొర్లకింద మరియు మండలంలో అతిపెద్ద సాగునీటివనరైన కాకతీయుల తుమ్మలచెరువు ఆయకట్టు కుందారం,కట్టుకాలువ కింద రెండువేల ఎకరాలలో జనవరి మాసంలో అన్నదాతలు యాసంగి వరినాట్లు వేశారు.వరికోతలు ఈ నెల ప్రారంభంలోనే మొదలయినప్పటికీ,తుఫాన్ ప్రభావం పొంచివున్నట్లు వాతావరణశాఖ హెచ్చరించడంతో రైతులు వరికోతలు నిలిపివేశారు.ప్రస్తుతం వాతావరణం అనుకూలించడంతో వరికోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.ఈ నెలాఖరువరకు వరుణుడు కరుణించినట్లయితే రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం సురక్షితంగా బయటపడే అవకాశాలున్నట్లు పేర్కొంటున్నారు.

## సిపిఎం పోరాట ఫలితమే తునికాకు బోనసుల పంపిణి

మణుగూరు రూరల్,మే 12 ప్రభాతవార్త:

సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా దశల వారి ఆందోళనలు, పోరాటల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తునికాకు కార్మికులకుబోనస్ పంపిణీ చేస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం ఉప్పతల నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా నాయకులు కనకయ్య మాట్లాడుతూ.. సిపిఎం ఆధ్వర్యంలో అనేక సార్లు వినతిపత్రాలు అందించడం,ఆందోళన కారణంగానే ఈ రోజు తునికాకు కార్మికులకు బోనస్లు అందించారే తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పతనం కాదన్నారు. చిత్తశుద్ధి ఉంటే పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధరఖాస్తు చేసుకున్న పోడు రైతులకు సర్వే నిర్వహించి హక్కువత్రాలు ఇవ్వాలన్నారు.చట్టానికి లోబడి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి కొడిశాల రాములు,లెనిన్ బాబు, టీవీఎంవి ప్రసాద్,సత్రపల్లి సాంబశివరావు, నాగమణి, తోటపద్మ,ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కప్ పోటీలను విజయవంతం చేయాలి ఎంపీపీ కాళిక

కరకగూడెం,ప్రభాతవార్త:

ఈ నెల 15 నుండి నిర్వహించే సీఎం కేసీఆర్ కప్ టోర్నమెంట్ ఆటల పోటీలను పెద్ద ఎత్తున విజయ వంతం చేయాలని కరకగూడెం మండల ఎంపీపీ రేగా కాళిక మండ యువకులకు పిలుపునిచ్చారు.శక్రవారం తన కార్యలయంలో మండల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేరున సీఎం కప్ టోర్నమెంట్ ఆటల పోటీలను 15 నుండి 17 వరకు మండల స్థాయిలో,22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో వాలీబాల్,కబడ్డీ,ఫుడ్‌బాల్,కోకో,అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తు న్నామని తెలిపారు.ఆసక్తిగల 15 నుండి 36 సంవత్సరాల వయస్సుయువకులు ఈ పోటీలో పాల్గొనాలని తెలిపారు.ఈ ఆటల పోటీలలో పాల్గొన దలచిన వారు ఈ ఫోన్ నెంబర్లలను సంప్రదించగలరు 9912362053, 7702983593

## శాంతిప్రేమకు చిహ్నాలుగా నర్స్ సేవలు
### -మంత్రి సత్యవతిరాథోడ్



మహబూబాబాద్, మే12, (ప్రభాతవార్త)

శాంతి ప్రేమకు చిహ్నాలుగా నర్సుల సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని గిరిజన సంక్షేమ, మహిళ శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని గిరిజన భవన్‌లో నైటింగేల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని నర్సింగ్ కళాశాల సిబ్బంది ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి మంత్రి నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ.. డాక్టర్లు వైద్యం అందిస్తే నర్సులు వైద్యంతోపాటు సేవలు కూడా అందించడం గొప్ప విషయం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2నర్సింగ్ కళాశాలలు మాత్రమే ఉండేవని రాష్ట్రం ఆవిర్భవించాక 33నర్సింగ్ కళాశాలలు మంజూరు చేసుకున్నామన్నారు. విద్యార్థులు వృత్తిలో పరిపూర్ణత పొందాలని మొదటి బ్యాచ్ మంచి బ్యాచ్‌గా పేరు తెచ్చుకోవాలన్నారు. తదనంతరం వచ్చే విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని కళాశాలలో 58మంది నర్సింగ్ విద్య అభ్యసిస్తున్నారని, వారందరు ఉత్తమ విద్యార్థులుగా నిలువాలని, ఉద్యోగాల కోసం ఇతర దేశాలకు వెళ్లాల్సిన పనిలేదనిన రాష్ట్రంలోనే మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.లీల, వైస్‌ప్రిన్సిపాల్ జోస్న, ఆర్సివో రాజ్యలక్ష్మి, అడ్మిన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల ద్వారా మోసపోవద్దు
### -జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్

మహబూబాబాద్, మే12, (ప్రభాతవార్త)

ఫెసుబుక్,ఇన్‌స్ట్రాగ్రామ్ వంటి తదితర సామాజిక మాధ్యమాలలో



వినియోగదారులను ఆకర్షించేందుకు అనేక ఆఫర్లు పెట్టి నమ్మిస్తారని ప్రజలు ఎవరుకూడా మోసపోవద్దని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ తెలిపారు. ఎవరైనా మీకు లాటరీ వచ్చిందని, జాబ్ ఇప్పిస్తామని, విలువైన వస్తువులు తక్కువ ధరకు ఇప్పిస్తామని పోస్టులు చేయడంగాని, మెసెజ్‌లు చేయడంగాని చేస్తే అటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అవి ఇప్పించకపోగా తిరిగి మన దగ్గర నుండే డబ్బులు వసూలు చేస్తారన్నారు. సైబర్ మోసగాళ్ల నుండి రక్షించుకోవాలంటే సోషల్‌మీడియా వేదికల ద్వారా వచ్చే అనధికారిక ప్రకటనలను నమ్మి మోసపోవద్దన్నారు. ఎవరైనా అలాంటి వారు మిమ్మల్ని సంప్రదిస్తే 1930కి ఫోన్‌గాని, సైబర్‌క్రైమ్ పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలన్నారు.

## కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే12, (ప్రభాతవార్త)

గత 14రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేసి వారికి ఉద్యోగభద్రత కల్పించాలని ఐఎఫ్‌టియు నాయకులు లింగన్న అన్నారు. శుక్రవారం కార్యదర్శుల సమ్మె శిబిరానికి చేరుకొని వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రొబిషన్ పిరియడ్ పూర్తి అయినప్పటికీ వారిని రెగ్యులర్ చేయకపోవడం బాధాకరం అన్నారు. ఉద్యోగ సమయంలో ఇచ్చిన హామిని వెంటనే అమలు చేయాలన్నారు. ఆయన వెంట సంఘం నాయకులు ఉన్నారు.

## 16,17 తేదీల్లో ముఖ్యమంత్రి కప్ ఆటల పోటీలు

ఇల్లెందు, (ప్రభాతవార్త :

ఇల్లెందు మండలంలోని 29 గ్రామ పంచాయతీల నుంచి 15 నుంచి 36 సంవత్సరాల వయసు కలిగిన యువతీ, యువకులకు ఈనెల 16,17 తేదీల్లో ముఖ్యమంత్రి కప్పు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఇల్లెందు ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లెందులోని సింగరేణి పాఠశాల క్రీడా మైదానంలో ఈ ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 15 నుంచి 36 ఏళ్ల వయస్సు కలిగిన వారు ఇల్లెందు మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 13,14 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తమ టీం పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. అథ్లెటిక్స్ 100 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందెం, వాలీబాల్, ఖోఖో, కబడ్డి, ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు ఎ.రాంబాబు పీఈటి 9701915754ను సంప్రదించాలని తెలిపారు. వయస్సు నిర్ధారణకై ఏదైనా ధ్రువపత్రం తీసుకొని రావాలని, ఈ క్రీడల్లో ఎంపికైన వారిని జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌కు పంపిస్తామని తెలిపారు.

## జగిత్యాల ఎస్సై అనిల్‌కుమార్ సస్పెన్షన్ విరమించాలి

ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త :

జగిత్యాల ఎస్ఐ అనిల్‌కుమార్‌పై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే విరమించుకోవాలని అఖిలభారత యాదవ మహాసభ ఇల్లెందు మండల అధ్యక్షుడు పుట్టా ఉపేందర్‌యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒక తల్లి బస్సులో ప్రయాణిస్తూ నిల్చొని పసి పిల్లోడికి పాలు ఎలా ఇస్తుందని, పిల్లోడి పాలు ఇవ్వడానికి సీటు కోరడం తప్పా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్, ఎంఐఎం ప్రభుత్వం ఎటువంటి దర్యాప్తు చేయకుండా ఎస్సై అనిల్‌ను సస్పెండ్ చేసి శాఖాపరమైన దర్యాప్తు చేయలేదని అన్నారు. ఒక వర్గం వారిని మంచిక చేసుకోవడం కోసం ఎస్సైని ఎటువంటి దర్యాప్తు లేకుండానే సస్పెండ్ చేయడం దిక్కుమాలిన ప్రభుత్వానికి చెల్లుతుందని అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలలో ఏళ్ల తరబడి తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా అనుకుంటున్నారని కల్వకుంట్ల కుటుంబానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. అనిల్‌కుమార్ విధుల్లోకి తీసుకోకపోతే రాష్ట్రంలోని గొల్ల కురుమల సత్తా ఏంటో రానున్న ఎన్నికల్లో చూపిస్తామని హెచ్చరించారు.

## కొనుగోలు కేంద్రంలో రైతును మోసం చేస్తే చర్యలు
### -వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ నాయిని రంజిత్



మహబూబాబాద్ రూరల్, మే12, (ప్రభాతవార్త)

ఆరుగాలం కష్టపడి పండించిన ధన్యాన్ని రైతు కొనుగోలు కేంద్రాల్లో విక్రయాలు చేసే సమయంలో మోసం చేస్తే చర్యలు తీసుకుంటామని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నాయిని రంజిత్ అన్నారు. శుక్రవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సంద వీరన్నతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు కూడా ధన్యాన్ని పూర్తిగా ఎండిన తర్వాత కొనుగోలు కేంద్రాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందిస్తున్న కనీస మద్దతు ధరకు విక్రయాలు జరుపుకోవాలని, కాంటా సమయంలో మోసాలకు పాల్పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇలాగే ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ సంద వీరన్న, ఉపసర్పంచ్ బీరిక వేణురెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్‌చైర్మన్ గుండా రాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీనివాస్, నాయకులు అశోక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజి సర్పంచ్ మృతి

మహబూబాబాద్ రూరల్, మే12, (ప్రభాతవార్త)

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏర్పుల వెంకన్నయాదవ్(45) శుక్రవారం మృతిచెందారు. గతంలో గ్రామానికి సర్పంచ్‌గా, ఎంపిటిసిగా ఎన్నికై ప్రజలకు సేవలందించారని, గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా తన సమస్యలాగా భావించి పరిష్కరించేవాడని అలాంటి వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందడం గ్రామంతోపాటు కాంగ్రెస్‌పార్టీకి తీరని లోటని నాయకులు, ప్రజలు పేర్కొన్నారు. మృతునికి భార్య వినోద, కుమార్తె, కుమారుడు ఉన్నారు.




## కనిపించ కుండా పోయిన నీటి తోట్లు
### -పట్టించుకోని సంబంధిత అధికారులు



టేకులపల్లి, (ప్రభాతవార్త:

పశువుల దాహార్తి తీర్చేందుకు నిర్మించిన నీటితోట్లు నిరుపయోగంగా మారాయని దానిని ఉపయోగంలో తెవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సరిలాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నాలుగేళ్ల క్రితం టేకులపల్లి మండలంలోని పలు గ్రామాలల్లో టేకులపల్లి, సులానగర్, ముత్యాలంపాడు ఎక్స్ రోడ్, బోడు తదితర ఏరియాల్లో పదుల సంఖ్యలో నీటి తోట్లు నిర్మించారని, కొన్నాళ్లకే వాటి నిర్వహణ మరిచారన్నారు. కొన్నింటి వద్ద బిగించిన ట్యాపులు విరిగిపోయాయని, వాటికి అనుసందానంగా ఉన్న నీటి పైపు లైన్లు మరమ్మతులకు గురయ్యాఅని దీంతో వేసవిలో పశువుల దాహార్తి తీర్చుకునేందుకు ఊళ్లకు దూరంగా ఉన్న వాగులు,చెరువుల చెంతకు పరుగులు పెగుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో నీరింకిన ప్రదేశాల్లోని బురద మడుగుల్లో జీవాలు చిక్కుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండలు మండుతున్న జీవాలకు నీళ్ల లేక ఇబ్బందులకు గురిఅవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి నీటి తొట్లు పునరుద్దరణ చేయాలని పశు పోషకులు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. మిషన్ భగీరథ జలాలు ముద్రోజులకొసారి అరకొరగా సరఫరా చేస్తున్నారని, పాత పద్దతిన పునరుద్దరించి పశువుల దాహార్తి తీర్చాలని కోరుతున్నారు. వెంటనే దీనికి సంబంధించిన అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.

## మాజీ మంత్రి తుమ్మలకు ఇల్లెందులో ఘన స్వాగతం



ఇల్లెందు, (ప్రభాతవార్త :

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఇల్లెందులో శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గంలోని బయ్యారం మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆహ్వానం మేరకు ఇల్లెందు మీదుగా బయ్యారం వెళ్లే క్రమంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆధ్వర్యంలో మంగళహారతులతో పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఇల్లెందులోని కరెంట్ ఆఫీస్ సెంటర్ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ఊరేగింపుగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, తుమ్మల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ కప్ పోటీలపై సమావేశం



*అశ్వారావుపేట రూరల్, మే 12 ప్రభాతవార్త:*

ఈనెల 15న మండల స్థాయిలో జరుగు సిఎం కెసిఆర్ కప్ పోటీలపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ కప్ టోర్నమెంట్ పేరిట ఆటల పోటీలను 15,16,17 తేదీల్లో మండల స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో అర్హత సాధించిన వారు 22,23,24 తేదీల్లో జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనవచ్చునని తెలిపారు. కావున ఆసక్తి గల 15 నుండి 36 సంవత్సరాల లోపు వయస్సు గల యువతీ యువకులు అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలో ్ల పాల్గొనాలని కోరారు. ముందుగా వివరాలు నమోదు చేసుకోవాలని మెహబూబ్ (9492315335), ప్రభాకరాచార్యులు (9491357842) నెంబర్‌లకు సంప్రదించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో తహశీల్దార్ విల్సన్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎస్ఐ రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించిన తుమ్మల



*దమ్మపేట, మే 12 ప్రభాతవార్త:*

గత 11 సంవత్సరాలుగా 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ వస్తున్న మండలంలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థులను మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. తుమ్మల స్వగృహంలో పాఠశాల హెచ్‌ఎం, సిబ్బందిని, ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఇదే విధంగా కొనసాగుతూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, ఎంఇఓ కీసరి లక్ష్మి, ఉపాధ్యాయులు రాయల హనుమంతరావు, సత్యనారాయణ, గ్రామ పెద్దలు ఎర్ర వసంతరావు, కాసాని నాగప్రసాద్, రాంబాబు, ఎస్ఎంసి చైర్మన్ భాగం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్‌ల సమ్మెకు ఎన్డీ, టిపిటిఎఫ్ మద్దతు

*మహబూబాబాద్ రూరల్, మే12, ప్రభాతవార్త*

ఉద్యోగంలో చేరేసమయంలో ప్రభుత్వం జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటని తెలంగాణ ప్రొగ్రెసివ్ టిచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మాజీ ప్రదాన కార్యదర్శి మైస శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణ సమీపాన గత కొద్దిరోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు న్యూడెమోక్రసి పార్టీతోపాటు టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు తెలిపి అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోరాడి సాదించుకున్న స్వరాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతుందని ఎంతో కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే భద్రత లేకుండా ప్రభుత్వం నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఇప్పటికైనా జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన మాటను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హలావత్ లింగ్యానాయక్, సామ పాపయ్య, ఎస్‌కె. జానిమియా, బాలాష్టి రమేష్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## మండలంలో కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్ర



*అశ్వారావుపేట రూరల్, మే 12 ప్రభాతవార్త:*

మండలంలోని మామిళ్ళవారిగూడెం, తిరుమలకుంట, రెడ్డిగూడెం గ్రామంలో కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. ఈక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొగళ్ళపు చెన్నకేశవరావు, నియోజకవర్గ నాయకులు దంజు నాయక్‌లు గడప గడపకు తిరుగుతూ రాహుల్ గాంధీ సేందేశపు కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను దంజు నాయక్ వివరించారు. ఈ క్రమంలో పలు శుభకార్యక్రమాల్లో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మరియమ్మ, చల్లా రమదేవి, లక్ష్మణరావు, యశోద కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మానసికోల్లాసానికి క్రీడలు దోహదం



*అశ్వారావుపేట రూరల్, మే 12 ప్రభాతవార్త:*

మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో దోహద పడతాయని నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ, జూపల్లి రమేష్‌లు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆసుపాక గ్రామంలో సర్పంచ్ కునుసోత్ లింగయ్య ఆధ్వర్యంలో గత 15 రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కాగా ఫైనల్ మ్యాచ్ గుమ్మల్ల పోసి కుమార్ టీమ్, అశ్వారావుపేట ఎస్‌కె సమీర్ టీమ్‌ల మధ్య హోరా హోరీగా జరగ్గా పోసికుమార్ జట్టు విజేతలగా నిలిచింది. కాగా విజేతలకు మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో మొదటి బహుమతి రూ.30వేలు జారె ఆదినారాయణ, ద్వితియ బహుమతి రూ.20వేలు జూపల్లి రమేష్‌లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతకు శారీరక శ్రమ అవసరం అని కొంత సమయం క్రీడలకు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూపల్లి ప్రమోద్, రామారావు, టోర్నమెంట్ నిర్వాహకులు నాగు, కరీమ్, నల్లపు ప్రసాద్, జానీ, రాజేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దీపికలకు మద్దతు:



గత 26 రోజులుగా పలు డిమాండ్‌ల సాధనకై పట్టణంలోని పాత మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిరవధిక సమ్మె చేస్తున్న ఐకెపి గ్రామ దీపికలకు జారె ఆదినారాయణ, జూపల్లి రమేష్‌లు సంఘీబావం తెలిపారు. వారితో పాటు సమ్మె శిబిరంలో కూర్చొని మాట్లాడుతూ ప్రభుత్వం విఓఎల న్యాయమైన డిమాండ్‌లను తక్షణం పరిష్కరించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరారు.

## 14న హనుమజ్జయంతి ఉత్సవం

*అశ్వారావుపేట రూరల్, మే 12 ప్రభాతవార్త:*

పట్టణ సమీప నందమూరినగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 14న హనుమజ్జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. ఈ క్రమంలో ఆలయం వద్ద ఉదయం నుండి పంచామృతాలతో, పండ్ల రసాలతో స్వామివారికి అభిషేకాలు, 11బస్తాల బియ్యంతో అన్నాభిషేకం(కుంభాభిషేకం) అనంతరం మద్యాహ్నం స్వామి వారి సన్నిధిలో భక్తులకు మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




## సి.యం కప్ క్రీడా పోటీలకు ఆహ్వానం

*అన్నపురెడ్డిపల్లి, మే 12, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో గల క్రీడా ప్రాంగణం నందు ఈ నెల 15,16,17 తేదీలలో సి.యం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి అన్నపూర్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ క్రీడా పోటీలలో ఖోఖో, కబడ్డీ, ఫుడ్‌బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్ నిర్వహించనున్నామని, ఈ క్రీడలకు మండలంలోని 15 నుండి 36 సం॥ల లోపు ఉన్న ఆసక్తి కలిగిన యువతీ, యువకులు స్థానిక పంచాయతీ కార్యాలయాలలోని కార్యదర్శులకు తమ పేర్లు ఇచ్చి నమోదు చేసుకోవాలని కోరారు. ఈ క్రీడలకు కమిటీ సభ్యులుగా తనతో పాటు, యంపిపి సున్నం లలిత, జడ్పీటిసి లాలమ్మ, తహశీల్దార్ భద్రకాళి, యం.ఇ.ఓ సత్యనారాయణ, యస్.ఐ షాహిన వ్యవహరిస్తారన్నారు.

## పంటలను పరిశీలించిన ఉద్యాన అధికారులు



*దమ్మపేట, మే 12 ప్రభాతవార్త:*

మండలంలో గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షం గాలిదూమారానికి నష్టపోయిన పంటలను ఉద్యాన శాఖ అదికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. మండల



పరిధిలోని ముష్టిబండ, ఆకినేపల్లి, దమ్మపేట, మందలపల్లి గ్రామాల్లో ఈదురు గాలల ప్రభావానికి అరటి, జీడిమామిడి, మామిడి, పామాయిల్ తోటలకు నష్టం జరిగింది. ఈ క్రమంలో మండల ఉద్యాన అధికారి కె సందీప్, క్లష్టర ఎఇఓ దీప్తి పంటలను పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ క్రమంలో అరటి 60 ఎకరాలు, జీడిమామిడి 30 ఎకరాలు, మామిడి 25 ఎకరాలు, పామాయిల్ 4 ఎకరాల మేర నష్టం జరిగిందని సంబంధిత వివరాలను నమోదు చేశారు. వివరాలను జిల్లా స్థాయి అధికారులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు జయప్రదం చేయండి

*దమ్మపేట, మే 12 ప్రభాతవార్త:*

ఈ నెల 16,17 తేదీల్లో జరిగే మండల స్థాయి క్రీడా పోటీలను యువత పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిడిఓ పేరొ ్కన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సోయం ప్రసాద్ అధ్యక్షతన మండల స్థాయి క్రీడా కమిటి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులతో సమావేవం నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ క్రీడల్లో 15 నుండి 36 సంవంత్సరాల లోపు వయస్సు గల యువతీ యువకులు పాల్గొనాలని కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్‌లలో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందని అన్నారు. వాలీబాల్ మొదటి బహుమతి రూ.10,116లు(జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు), ద్వితియ బహుమతి రూ.7,116లు (ఎంపిపి సోయం ప్రసాద్), కబడ్డీ ప్రథమ రూ.10,116లు (మండల సర్పంచ్‌ల సంఘం), ద్వితీయ బహుమతి రూ.7.116లు (ఎంపిటిసి సభ్యులు) స్పాన్సర్ చేస్తుండగా వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు షీల్డ్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. కావున ఆసక్తి గల వారు 15వ తేదీ మద్యాహ్నం లోపు వివరాలు తెలపాలన్నారు.

# ఆరులక్షల మందికి కంటి పరీక్షలు

**-కొనసాగుతున్న కంటి వెలుగు**

**-3లక్షల 50 వేల మందికి కంటి ఆరోగ్యం బాగుంది**



కారేపల్లి, ప్రభాతవార్త, మే 12

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో 3లక్షల 50 వేల మందికి కంటి చూపు సంపూర్ణంగా ఉన్నట్లు గుర్తించామని డిప్యూటీ డిఎంహెచ్ఓ డి రాంబాబు అన్నారు. కారేపల్లిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. శిబిరం నిర్వహణ,ఏర్పాట్లపై ఆరా తీసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 18 నుండి జూన్ 2 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 68 రోజుల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు ఆరు లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించామని అందులో లక్షా ఆరువేల మందికి రీడింగ్ పాయింట్ కళ్లద్దాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. 56 వేల మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించివారిని జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో శ స్త్ర చికిత్సకు అవసరమైన ఏరా ్పట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళ్లకు సంబందించి వైద్యుల సలహాల మేరకు నడుచుకోవాలని లేనిచో కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుందని చెప్పారు. కారేపల్లి ప్రాథమిక ఆర్యోగ కేంద్ర సిబ్బంది పనీతీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు ప్రాదమిక ఆరోగ్య కేంద్రాన్ని ముందుగా ఆకస్మిక తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ప్రజల నుండి అంబులెన్స్ ఏరా ్పటుతోపాటు పడకల సంఖ్య పెంచాలని కోరారు. ఈ కార ్యక్రమంలో మండల వైద్యాధికారి భూక్యా సురేష్, శ్రేష్ట, సురేష్, సూపర్వైజర్ కె సూర్యం, రాజేందర్, ఎఎన్ఎం శ్యామల, ఎల్ అనిత, ఆశా వర్కర్లు కుమారి, కళ్యాణి,షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ఎంపి నామా, ఎమ్మెల్యే రాములునాయక్



వైరారూరల్, మే12,ప్రభాతవార్త:

వైరా రూరల్ మండలం గోవిందాపురం గ్రామంలో పర్యటించిన ఖమ్మం ఎంపి, బిఆర్ఎస్ లోక్సభ పక్షనేత నామా నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం తల్లి బుద్దా మాణిక్యమ్మ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకొని వారి ఇంటికెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పారు. ఇటీవల కొత్తగా పెళ్లయిన గుజ్జర్లపూడి నాగార్జున దంపతులను ఆశీర్వదించారు. ఓర్సు నరసింహ భార్య పార్వతి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పారు. అన్నెం లక్ష్మయ్య భార్య కమలమ్మ ఇటీవల మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే గన్నవరం గ్రామంలో మాజీ సర్పంచ్ కోరె వెంకటేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలు కాగా ఇంటికెళ్లి ఆయన పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమన్వయ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, వైరా ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, జెడ్పీకోఆప్షన్ సభ్యులు లాల్మహ్మద్, వైరా మండల రైతు సమన్వయ కన్వీనర్ ఎర్రమల రవీందర్రెడ్డి, జిల్లా బిఆర్ఎస్ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు(బుజ్జి), ప్రధాన కార్యదర్శి అమరనేని మాధవరావు, స్థానిక సర్పంచ్ బుద్దా సురేష్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్రావు, టెలికాం అడ్వైజరీ మెంబర్ చితానతరు సింహాద్రియాదవ్, మోరంపూడి ప్రసాద్, నామ సేవాసమితి సభ్యులు చీకటి రాంబాబు, మున్సిపాలిటీ కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, వైరా కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, గన్నవరం సర్పంచ్ వేమిరెడ్డి విజయలక్ష్మి, గన్నవరం ఎంపిటిసి ఎర్రమల సౌజన్య, గరికపాడు సర్పంచ్ కోట ఏలీషా, వేమిరెడ్డి కోటిరెడ్డి, వైరా మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సింగవరపు నరేష్, మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబా, రత్నరాజు, గుజ్జర్లపూడి దేవరాజు, చార్లెస్, గొల్లపూడి పులిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం మెంబర్ గుగ్గిళ్ళ రాధాకృష్ణ, చాపలమడుగు బెన్నీ, వీసం మురహరి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు బాగున్నాయి: డాక్టర్ పెరుమాళ్ళ



వైరా, మే12,ప్రభాతవార్త:

వైరా లయన్స్క్లబ్ అధ్యక్షులుగా చింతోజు నాగేశ్వరరావు సేవలు బాగున్నాయని మైక్రో క్యాబినెట్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత పేర్కొన్నారు. చింతోజు నాగేశ్వరరావు, సీత దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 415 కార్యక్రమాలకు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలో మొదటి స్థానంలో క్లబ్ను ఉంచారని, 15 సంవత్సరాల కాలంగా వైరా లయన్స్క్లబ్లో ఏ అధ్యక్షులు చేయని విధంగా సమాజానికి సేవలు అందించారని తెలిపారు. కావున సభ్యులు అందరూ సమాజానికి సేవలు అందించారని తెలిపారు. కావున సభ్యులు అందరూ ఇటువంటి సేవా గ్రహీతకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. సంవత్సర కాలంలో రూ.2.24లక్షలతో అనేక సేవలు అందించారని, ధాతల సహకారంతో ఉచిత అల్పాహార కార్యక్రమానికి రూ.2.10లక్షలతో సేవలు అందించారని కృష్ణమూర్తి తెలిపారు. ఇటువంటి సేవామూర్తిని మరోసారి మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమానికి కోఆర్డినేటర్గా కొనసాగించాలని క్లబ్ సభ్యులకు ఆయన సూచించారు. అనంతరం చింతోజు నాగేశ్వరరావు, సీత దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని నిరుపేద మహిళ సిహెచ్.వనజకు ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు కుట్టుమిషన్ను వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ టు ఎలెక్ట్ నంబూరి మధుసూదనరావు చేతుల మీదుగా అందించారు. అనంతరం మధు మాట్లాడుతూ సంవత్సర కాలంలో సేవా కార్యక్రమాల్లో పట్టువదలని విక్రమార్కుడిల్లా అనేక సేవలు అందించి వైరా లయన్స్క్లబ్ను జిల్లాలో నెంబర్వన్ స్థానంలో ఉంచారని ఆయన కొనియాడారు. అనంతరం కొల్లా రాంబాబు, నాగేశ్వరరావును దంపతులకు సభ్యులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాయపూడి వెంకటేష్, ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణతో పాటు జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్బాబు, కోదండ రామాలయం చైర్మన్ మైక్రో క్యాబినెట్ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, రీజియన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, జిల్లా నాయకులు గజ్జల కృష్ణమూర్తి, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, చింతలపూడి వెంకటేశ్వర రావు, చింతనిప్పు వెంకటయ్య,ఏపూరి, సభ్యులు అబ్బూరి రమేష్, కొల్లా రాంబాబు, రాయల కృష్ణారావు, సిహెచ్.వాసవి పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాందాస్నాయక్



కారేపల్లి, ప్రభాతవార్త, మే 12

సింగరేణి మండలం మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్నాయక్ సోదరుడు శంకర్ నాయక్, వైశాలిల వివాహ రిసెప్షన్కు హాజరై శుక్రవారం నూతన వధూవరులను టిపిసిసి సబ్యులు వైరా నియోజకవర్గ ఇంచార్జి మాలోతు రాందాస్ నాయక్ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్నాయక్, మేదర టోనీ, దారావత్ వెంకటేశ్వర్లు దారావత్వినోద్, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన బిఆర్ఎస్ నేతలు



కారేపల్లి, ప్రభాతవార్త, మే 12

సింగరేణి మండలం భాగ్యనగర్ తండా ఎంపిటిసి ఆలోతు ఈశ్వరీ నందరాజ్ కుమారుడు హీరాలాల్, గీతాంజలిలను శుక్రవారం బిఆర్ఎస్పార్టీ మండల అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్,ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బాగ్యనగర్తండా సర్పంచ్ ఇస్లావత్ సుజాత, బానోతు కుమార్, బానోతు మారు స క్రు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గౌస ్పాషా, సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా రాంకిషోర్నాయక్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి బానోతు కోటి, గుగులోతు హారు, కల్తీ అరుణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపి



కారేపల్లి, ప్రభాతవార్త, మే 12

ఖమ్మం మాజీ పార్లమెంటు సబ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సింగరేణి మండలం మాదారం భాగ్యనగర్తండా గ్రామాలలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను అందజేసారు. మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్నాయక్ సోదరుడు శంకర్నాయక్ వైశాలిల వివాహ వేడుకకు హాజరయ్యారు. పొంగులేటికి కుటుంబసభ్యులు గ్రామస్తులు బాణాసంచా కాల్చి స్వాగతం పలికారు. గ్రామస్తులకు అభివాదం చేస్తూ నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గిరిజనుల సాంప్రదాయ రీతిలో మహిళలు నృత్యం చేస్తుండగా దానిలో పాల్గొన్నారు. అదేవిధంగా భాగ్యనగర్ తండా ఎంపిటిసి ఆలోతు ఈశ్వరీ నందరాజ్ కుమారుడు హీరాలాల్, గీతాంజలిలను ఆశీర్వదించారు మాదారం సర్పంచ్ ఇచ్చిన విందులో మాజీ ఎంపి అనుచరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో తుళ్లూరి బ్రహ్మయ్య,మేకల మల్లిబాబు,బొర్రా రాజశేఖర్, బానోతు విజయాబాయి, ఆదెర్ల స్రవంతి, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు గుగులోతు శ్రీనునాయక్, ఎండి హనీఫ్, ఎస్కె మజీద్పాషా, సైదులు, మాదారం ఉపసర్పంచ్ బాగం వెంకట అప్పారావు, గుర్రం నరసయ్య, కిలారు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.




# "మొక్కల ఆరోగ్యం - పర్యావరణ పరిరక్షణ" అంశంపై అవగాహన

**సత్తుపల్లి, మే 12, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మొక్కల ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జేవీఆర్ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో

శుక్రవారం మొక్కల ఆరోగ్యం - పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. కె. విజయ్ కుమార్ మొక్కల ఆరోగ్యం, ప్రపంచంలో పేదరికం, ఆకలి, ఆర్థిక అభివృద్ధి పర్యావరణంపై ప్రభావం చూపుతుందని, మొక్కలకు వచ్చే వివిధ వ్యాధులు, మిడతలు, కీటకాల కారణంగా ఆహార పంట ఉత్పత్తికి 40శాతం ప్రపంచ వ్యాప్తంగా నష్టం వాటిల్లుతుందని తెలిపారు. రసాయనాలు, క్రిమి సంహారక మందులు ,ఎరువులు వాడకం వల్ల పంటల ఆరోగ్యం, పర్యావరణం,ఉత్పత్తిపై ప్రభావం చూపుతుందని తెలిపారు. ఉష్ణోగ్రత పెరగడం వల్ల ఇంతకు ముందు వ్యాధులు లేని ప్రాంతాలలో పంటలపై వ్యాధులు



ప్రబలుతున్నాయని వృక్షశాస్త్ర విభాగాధిపతిడా. కె. విజయ్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఐక్య రాజ్య సమితి ఎఫ్ఏవో ప్రకారం 2050 నాటికి వ్యవసాయ ఉత్పత్తి ఇప్పుడున్న ఇత్పత్తి కంటేఏ 60 శాతం పెరగాలని, అప్పుడే పెరుగుతున్న జనాభాకు ఆహార

అవసరాలు సరిపోతాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ పానెం రామచంద్రరావు మాట్లాడుతూ మొక్కల సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని మొక్కలను సంరక్షించుకో వాలని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో

బిఎస్సీ వృక్షశాస్త్ర విభాగం విద్యార్థులు,ఎకో క్లబ్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సిఐ హనూక్‌కి హోమ్ మినిస్టర్ అవార్డు




**పెనుబల్లి, మే 12, ప్రభాతవార్త**

పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో విశేష సేవలు చేసినందుకు గాను సత్తుపల్లి రూరల్ సర్కిల్ సిఐ హనూక్‌కి సెంట్రల్ గవర్నమెంట్ యూనియన్ హోమ్ మినిస్టర్ అవార్డు తెలంగాణ హోమ్ మినిస్టర్ మహ్మద్ అలీ, తెలంగాణ డిజిపి అంజనీకుమార్ సమక్షంలో అందజేశారు.

## న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**పెనుబల్లి, మే 12, ప్రభాతవార్త**

సమ్మె చేస్తున్న తెలంగాణ పంచాయితీ కార్యదర్శుల న్యాయమైన సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడు చలమాల విఠల్‌రావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, జిఎంపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు మామిళ్ళ వెంకటేశ్వర్లు, ఐద్వా పెనుబల్లి మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## రామారావుని పపామర్శించిన రామిరెడ్డి

**కామేపల్లి, మే 12, ప్రభాతవార్త :**

ప్రముఖ వ్యాపరవేత్త జిఆర్ఆర్ ఇండస్ట్రీస్ అధినేత గొడవర్తి రామారావుని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, కామేపల్లి మండల జడ్పీటీసీ బానోత్ వెంకట్‌ప్రవీణ్‌కుమార్‌నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, లింగాల ఎంపీటీసీ రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, పెంజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, తాళ్ళగూడెం పాలకవర్గ సభ్యుడు నల్లమోతు వెంకట నర్సయ్య, గోవింద్రాల గ్రామ కాంగ్రెస్ నాయకుడు మాలోత్ బావుసింగ్, మాలోత్ ప్రేమ్‌కుమార్, వినోద్ తధితరులు శుక్రవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్దితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దు... ధైర్యంగా ఉండాలని కోరారు.

## ప్రభుత్వమే ధాన్యం రైతులను ఆదుకోవాలి



**తల్లాడ, మే 12, ప్రభాతవార్త**

అకాల వర్షం మూలానా పంట నష్టపోయిన ధాన్యం రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని కలకొడిమ గ్రామంలో సిపిఎం పార్టీ తెలంగాణ రైతు సంఘం ప్రతినిధి బృందం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ రైతు ఆరుగాలం పండించిన పంట అకాల వర్షంతో నష్టపోతే అధికారులు మాత్రం నిబంధన పేరుతో కొనుగోళ్ళలో ఆలస్యం చేయటం సబబు కాదన్నారు. తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనను అర్థం చేసుకుని ఎక్కువ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. మిల్లర్ల పెత్తనం తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాతా భాస్కరరావు, సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, మాదినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**తల్లాడ, మే 12, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని మాజీ మంత్రి సంభాని అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని బాలపేట, రెడ్డిగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి, ఇంటి ఇంటికి తిరుగుతూ రాహుల్‌గాంధి సందేశాన్ని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యాలపై రూపొందించిన ఛార్జిషీట్‌ను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చి ప్రజలకు సుభిక్షపాలన అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, కొండూరు కిరణ్, దగ్గుల రఘుపతిరెడ్డి, కటికి కిరణ్, ఎర్రి కృష్ణారావు, తాళ్ళ వెంకటేశ్వర్లు, పగిడిపల్లి రవి, భూక్యా అంజయ్య, కెవి. నాయుడు, బంగారు సుబ్బయ్య, పడాల వెంకటేశ్వర్లు, అమరయ్య, కటికి కాంతారావు, కటికి నరసింహారావు, జమాల్, వెంకట రామయ్య, రమేష్, ప్రభాకర్, మైసయ్య, శ్రీను, వంశీ, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## నవచైతన్య సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, మే 12, ప్రభాతవార్త:**

నవచైతన్య స్వచ్ఛంధ సంస్థ ఆరంభం నుంచి ప్రజలకు వివిధ సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. నవచైతన్య స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జలగంనగర్‌కు చెందిన పామర్తి శిరీష గత కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతుండగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతులమీదుగా రూ. 35 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో సైతం మేమున్నామంటూ నవచైతన్య స్వచ్ఛంధ సంస్థ ముందుకు వచ్చి చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి చేయూతనందిచడం స్ఫూర్తిదాయకమన్నారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ మాట్లాడతూ నవచైతన్య స్వచ్ఛంధ సంస్థకు సమాజంలో మంచి గుర్తింపు ఉందని, ఇటువంటి సేవలు భవిషత్‌లో

మరిన్ని అందించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గాదె నర్సింహారెడ్డి, తోట కిరణ్,డైరెక్టర్‌లు రాగం శ్రీను,బొలిపోగు సురేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసుదేవరావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు షేక్. రఫి, మల్లూరు అంకం రాజు, నాయకులు దొడ్డాకుల గోపాలరావు, కంటె అప్పారావు, ముదిగొండ రామారావు,ఎండి గఫార్, ఎస్‌కె.యాకూబ్, దాసు, రావుల అనినాష్, యాస లత తదితులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, మే 12, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సధాశివునిపాలెం గ్రామానికి చెందిన కందుకూరి కోటేశ్వరరావు, మారేశ్వరి దంపతుల కుమారుడు కృష్ణయ్య, కావ్యశ్రీలకు ఇటీవల వివాహం జరిగిన సందర్భంగా నూతన దంపతులను శుక్రవారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆశ్వీర్వదించారు. ఎమ్మెల్యే సండ్ర వెంట ఉపసర్పంచ్ కాల్నేని వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, రైతు సమన్వయ అధ్యక్షుడు తుంబూరు దామోదర్‌రెడ్డి, ఆత్మ డైరెక్టర్ వినుకొండ వెంకట్రామయ్య, మాజి ఎంపిటీసీ పర్సా కృష్ణ, మాజి ఉప సర్పంచ్ జక్కంపూడి వెంకన్న, సోషల్ మీడియా మండల కోశాధికారి గోళ్లమూడి శ్రీనివాసరావు, నాయకులు అనపరెడ్డి సత్యనారాయణరెడ్డి, రెడ్ల రాము, కర్నాటి భద్రం, వినుకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణి

**కల్లూరు, మే 12, ప్రభాతవార్త**

కల్లూరు హెరిటేజ్ డిస్ట్రిబ్యూటర్ లక్కినేని నరేష్ కుమార్తె లక్కినేని దేవి శరణ్య జన్మదినం సందర్భంగా శుక్రవారం కల్లూరు నూతన బస్టాండ్‌లో ప్రయాణీకులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ప్రయాణీకులకు 50 రోజుల మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కల్లూరు బస్టాండ్‌లో ప్రయాణీకుల మధ్య దేవి శరణ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రయాణీకుల తరఫున, కల్లూరు మండల ప్రజల తరఫున లక్కినేని కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# బిజేపి మతోన్మాద విధానాలను ఎండగట్టాలి

## తమ్మినేని వీరభద్రం పిలుపు

నేలకొండపల్లి, మే 12 ప్రభాతవార్త:

బిజేపి మతోన్మాద విధానాలను ప్రజలు ఎండగట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపు నిచ్చారు. శుక్రవారం బోదులబండ గ్రామం నందు గ్రామ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ దేశంలో అన్ని

రాజకీయ పార్టీలు బిసిల లెక్కలు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నా కేంద్ర బిజేపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి దేశ ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని ఆయన చెప్పారు. ఉపాధి హామీ పథకంకు నిధులు తగ్గించారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి రాకుండా బిఆర్ఎస్‌తో కల్సి వామపక్షపార్టీలు పని చేస్తాయని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో పాలేరు డివిజన్ సిపిఎం ఇంచార్జ్ బండి రమేష్, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చా



నర్సింహరావు, బెల్లంకొండ సత్యనారాయణ, చింతల భాస ్కర్, కట్టెకోల వెంకన్న, సీతారాములు, ఎల్లయ్య, మధు, వీరభద్రం, రమేష్, చలపతి తదితరులు




## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

నేలకొండపల్లి, మే 12 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపలి ్ల ఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడించారు. 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆయన చెప్పారు. నేలకొండపలి ్ల పిహెచ్‌సి ఆధ్వర్యంలో శుక్రవారం బుద్దార ం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిభిరంను ఎంపిడివో కే.జమలారెడ్డి, ఆగ్రామ సర్పంచ్ సామినేని శిరీష ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ మణిబాబు, పిఎంవోవో ప్రవీణ, పిహెచ్‌ఎన్ చావా దుర్గ, హెల్త్ సూపర్‌వైజనర్ తిరుపతమ్మ, ఎంఎల్‌హెచ్‌వి ఉమామహేశ్వరీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, డిఈవోషహనాజ్, ఏఎన్ఎం సంధ్యారాణి, గ్రామ పెద్దలు సామినేని వాసు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిపిఆర్‌వోగా రాజేంద్రప్రసాద్

మహబూబాబాద్, మే12, ప్రభాతవార్త

జిల్లా నూతన డిపిఆర్‌వోగా రాజేంద్రప్రసాద్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. హన్మకొండ నుండి మహబూబాబాద్‌కు బదిలీపై వచ్చినట్లు పెర్కొన్నారు. శాఖపరమైన విధులను సక్రమంగా కొనసాగిస్తూ అందరికి అందుబాటులో ఉంటానన్నారు.

## నిబంధనలకు విరుద్దంగా నిర్మాణాలు

### -చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు

మహబూబాబాద్, మే12, ప్రభాతవార్త

మున్సిపాలిటీలో నిబందనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేస్తుంటే మున్సిపల్ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. మున్సిపాలిటీ నడిబొడ్డున 33వ వార్డు నెహ్రుసెంటర్ నుండి పత్తిపాక వెళ్లే రోడ్డుకు ఆనుకొని నూతన భవన నిర్మాణాన్ని నిబందనలకు విరుద్దంగా నిర్మిస్తున్నారు. నిత్యం మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది దానిని



చూస్తూ నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం రోడ్డు నుండి 5.1/2 ఫీట్లు సెట్‌బ్యాక్ చేసి నిర్మించాలనే నిబందన ఉండగా రోడ్డుకు ఆనుకొని భవన నిర్మాణం చేస్తున్నారు. మరో వైపు కూడా రోడ్డు ఉండగా దానిని ఆనుకొని నిర్మాణం చేపడుతున్నారు. అదిగాక నూతన నిర్మాణానికి చుట్టూ 3.1/2ఫీట్లు సెట్‌బ్యాక్ చేయాలనే నిబందన ఉన్నా దానిని పట్టించుకోకుండా నిర్మాణం చేస్తున్నారు. దానిలోనే బోరు బావి పిల్లర్‌కు రోడ్డుకు మద్యలో ఏర్పాటు చేశారని ఇదంతా చూస్తున్న మున్సిపల్ అధికారులు తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఇట్టి నిర్మాణం గురించి శుక్రవారం ఉదయం టౌన్ ప్లానింగ్ అధికారికి ఫొన్‌చేయగా నేను వెళ్లి చూసి వెంటనే సమాచారం ఇస్తానని చెప్పి శానిటైజర్ వర్కర్‌లను పంపించి అన్ని కోలతలు సజావుగానే ఉన్నాయని వారు చెపుతున్నారు. శానిటైజర్ వర్కర్లకు ప్రభుత్వ నిబందనల గురించి ఏం తెలుసని ప్రజలు చర్చించుకుంటున్నారు. వెంటనే అధికారులు విచారణ చేపట్టి ప్రభుత్వ నిబందనలకు లోబడి నిర్మాణాలు చేసేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

***-టౌన్ ప్లానింగ్ అధికారి వివరణ:*** మున్సిపాలిటి నిబందన గురించి వివరణ అడగగా నాకు తెలియదు అది తహశీల్దారు ఆదీనంలో సైట్ ఇన్‌స్పెక్షన్ ఉంటదని తర్వాత వివరాలు మా దగ్గరకు వస్తాయని, ఆన్‌లైన్‌లో చూసి చేపుతానని తెలిపాడు.

## పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తాం

మహబూబాబాద్, మే12, ప్రభాతవార్త

జిల్లాలోని జూన్ 11న నిర్వహించే గ్రూప్-1 పరీక్షలకు పకడ్బందీ



ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శుక్రవారం ఐడిఒసిలోని కలెక్టర్ సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లపై సంబందిత అధికారులతో సమీక్షించారు. 5592మంది పరీక్ష వ్రాస్తు న్నా రని అందుకు మహబూబాబాద్, తొర్రూరు, మరిపెడలో సుమారు 18సెంటర్‌లలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించి అనుకూలంగా ఉన్నవాటినే ఎంపిక చేయాలని, ప్రతి గదిలో డ్యూయల్‌డెస్కులు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డివోలు కొమురయ్య, రమేష్, కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల హామీలకు సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా అమలు కాలే...



ముదిగొండ, మే 12, ప్రభాతవార్త :

వీఆర్ఏల సమస్యలు (డిమాండ్ల)కు ప్రభుత్వం సానుకూలంగా అసెంబ్లీ సాక్షిగా సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పలుమార్లు హామీలు ఇచ్చి సంవత్సరాలు అవుతున్న నేటికీ అమలు కాకపోవటంతో వీఆర్ఏల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రం ముదిగొండలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తమ సమస్యలను వెంటనే పరిష్కరించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. అనంతరం వీఆర్ఏల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జమాల్, పాపారావు, జానీ, సత్యానందం, శ్రీనివాస్, పాషా, సొందు, ఉపేందర్, ఖాసీం, రఫీ, ఆయా గ్రామాల వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



ముదిగొండ, మే 12, ప్రభాతవార్త :

మండల కేంద్రం ముదిగొండతో పాటు ఆయా గ్రామాలలో గురువారం సాయంత్రం ఒక్కసారిగా ప్రకృతి విలయతాండవం సృష్టించడంతో మండలంలో పలు చోట్ల ఇల్లు భారీగా ధ్వంసం అయ్యాయి. వీటితో పాటు కొన్ని చోట్ల చెట్లు, విద్యుత్ స్థంబాలు ఎక్కడికక్కడ విరిగి ఇళ్ళపై పడటంతో తీవ్ర నష్టం వాటిల్లిందని, మండల సీపీఎం పార్టీ బృందం స్పందించి వారి ఆధ్వర్యంలో మండల రెవిన్యూ అధికారులకు, ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతి పత్రాలను అందజేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే బాధిత కుటుంబాలను ఆదుకోని, బాధితులకు అండగా ఉండాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, టీఎస్ కళ్యాణ్, బట్టు రాజు, మందరపు వెంకన్న, వీరభద్రం, బాధితులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ప్రదీప్‌రావు

ప్రభాతవార్త-పోచమ్మమైదాన్‌ప్రతినిధి:

తూర్పు నియోజకవర్గంలోని కరీమాబాద్‌కు చెందిన చింతకింది సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం క్రిస్టియన్ కాలనీకి చెందిన పోగుల పరంజ్యోతి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లూథర్ మార్టిన్ కందిమల్ల మహేష్, సైనిష్, స్థానిక పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ సిబ్బంది అభినందనీయులు



నేలకొండపల్లి, మే 12 ప్రభాతవార్త:

రోగులకు సేవలు అందించడంలో రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఎంతో అంకితభావంతో పని చేస్తున్న నర్సింగ్ సిబ్బంది అభినందనీయులని సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం ప్రభుత్వ హస్పిటల్ నందు నర్సింగ్ వృత్తికి ఆధ్యురాలైన ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటంకు పూలమాలలు వేసి, క్రొవ్వొత్తులు వెలిగించి వారు నివాళులు అర్పించారు. సూపరిండెంట్ యాంతోనమ్మకు వారు శాలువా కప్పి సన్మానించారు. కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్పిటల్ స్టాఫ్‌నర్సులు మానస, అనురాధ, లావణ్య, ఏఎన్ఎంలు యశోద, నాగమణి, వెంకటరమణ, భార్గవి, హెచ్ఇవో చంద్రశేఖర్, డిఈవో రాము, టిబి సూపర్‌వైజర్ దేవయ్య, ఫార్మసిస్టు రాంబాబు, ల్యాబ్ టెక్నీషియన్‌లు ఈగ అనిల్‌కుమార్, రవి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి



నేలకొండపల్లి, మే 12 ప్రభాతవార్త:

్ల మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, ఉమాదేవి దంపతుల కుమారుడి వివాహం శుక్రవారం శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్ నందు జరిగింది. వివాహ వేడుకలకు మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై నూతన వధూవరులు మన్నె నరేష్‌యాదవ్, వినీలను నూతన వస్త్రాలను ఆయన అందచేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు నెల్లూరి భద్రయ్య, చెరువు స్వర్ణ, చిలకల సీతారావమ్మ, గంజికుంట్ల వెంకన్న, మేకల మల్లిబాబుయాదవ్, జాన్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు. అలాగే, వివిద రాజకీయ పార్టీల నాయకులు హాజరై నూతన వధూవరులను

# వర్షాకాలం రాకముందే ఇంజనీరింగ్ పనులను పూర్తిచేయండి

**-గుత్తేదారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు**

**-సంబంధిత డీఈలు, ఏఈలు చొరవ చూపాలి**

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**



భద్రాచలం, ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీ గిరిజన మండలాల్లోని గ్రామాలలో ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపడుతున్న పనులు వర్షాకాలం రాకముందే త్వరితగతిన పూర్తయ్యే విధంగా సంబంధిత డీఈలు, ఏఈలు చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులతో గిరిజన గ్రామాల్లో చేపడుతున్న ఇంజనీరింగ్ పనుల పురోగతిపై డివిజన్ వారీగా సమీక్షించారు. మారుమూల 121 గిరిజన గ్రామాలకు బిటి రోడ్ల నిర్మాణం కొరకు 178 కోట్ల 49 లక్షలు మంజూరై నందున, ఆ పనులు వర్షాకాలం రాకముందే పూర్తిచేసి గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని, నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం కింద చేపట్టబోయే పనుల కొరకు తొందరగా టెండర్ దారులను పిలిపించి పనులు ప్రారంభించాలని, 28కోట్ల 50 లక్షల నిధులు విడుదలైనందున గిరిజన గ్రామాల్లో 185 పనులు అనగా సబ్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, గర్భినీ స్త్రీలకు ప్రసూతి వార్డుల పనులు తొందరగా ప్రారంభించి సకాలంలో భవనాలు నిర్మించలని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు గిరిజన భవనాలకు రూ.కోటి 10 లక్షలు మంజూరై ఆరు గిరిజన భవనాలు పూర్తయ్యాయని, నిర్మాణం చేపడుతున్న వైరాలోని గిరిజన భవనం కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గిరిజన గ్రామాలలో 199 గ్రామపంచాయతీలకు ఒక్కొక్క గ్రామపంచాయతీ భవనానికి రూ.20 లక్షల చొప్పున మంజూరైనందున గ్రామాలలోని సర్పంచులతో కలిసి టెండర్దాలను పిలిపించి తొందరగా టెండర్లు వేసి ఆపనులు కూడా ప్రారంభించి త్వరితగతిన పూర్తయ్యే విధంగా డీఈలు, ఏఈలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అలాగే ఆరు గురుకుల పాఠశాలలో అదనపు గదులు, పాఠశాలల్లో సౌకర్యాల కొరకు 5 కోట్లు మంజూరైనందున ఒక్కొక్క పాఠశాల యొక్క లేఔట్‌లు రిపేర్ల కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని, అనంతరం పనులు కూడా తొందరగా ప్రారంభించి పాఠశాలల్లో తెరవక ముందే పూర్తి స్థాయిలో పనులు పూర్తయ్యే విధంగా సంబంధిత డీఈలకు, ఏఈలకు సలహాలు, సూచనలు ఇస్తూ ఉండాలని పనుల విషయంలో మాత్రం అశ్రద్ధ చూపకూడదని, పనులు నాసిరకంగా కాకుండా పటిష్టంగా పనులు జరిగేలా చూడాలని, ఏ మాత్రం అలసత్వం జరిగిన సంబంధిత ఏఈ, డీఈలపై పనులు చేస్తున్న కాంట్రాక్టర్లపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, పాల్వంచ డీఈ రాములు, అశ్వరావుపేట డిఈ రామిరెడ్డి, ఏఈలు రాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ మైలు రాయివద్దే ప్రమాదాలు - మరణాలు ..!

**-ఆంధ్రకేసరి నగర్ సమీపంలో తరుచూ రోడ్డు ప్రమాదాలు**

**-ప్రమాదకరంగా మారిన మూల మలుపు**

**-రోడ్డు పక్కన భారీ చింతచెట్లు, మూలమలుపు వద్ద మైలు రాయి ఉండడంతో జరుగుతున్న ప్రమాదాలు**

**-రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ఆర్ అండ్ బీ అధికారులు చర్యలు చేపట్టాలి**





దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలం ఆంధ్రకేసరి నగర్ గ్రామశివారులోని మూలమలుపు వద్ద వెంకటాపురాన్ని సూచించే మైలు రాయి వద్ద తరుచూ ప్రమాదాలు జరిగి అనేకమంది ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. ఆ మూలమలుపు వద్ద ఇటీవల ఆర్ అండ్ బీ శాఖ అధికారులు జీబ్రాలైన్ (స్పీడ్ బ్రేకర్‌లు) నిర్మించారు. కానీ వాహనదారులు ఆ జీబ్రాలైన్‌ను తప్పించేందుకు తారు రోడ్డు క్రిందకు దిగి వెళ్తున్న క్రమంలో ప్రక్కనే ఉన్న మైలు రాయిని ప్రమాదవశాత్తు ఢీ కొంటూ మృత్యువాత పడుతున్నారు. అలాగే ఆ మూలమలుపు వద్ద భారీ చింతచెట్లు రోడ్డుకు ఇరువైపులా ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. బుధవారం రాత్రి రేగుబల్లి గ్రామానికి చెందిన కుసిని విమలాకర్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళ్తూ ఆ మైలు రాయిని ఢీ కొట్టడంతో మృత్యువాత పడ్డాడు. అలాగే గతంలో అనేక ప్రమాదాలు ఆ ప్రాంతంలో చోటుచేసుకున్నాయి. ములకపాడు గ్రామానికి చెందిన జోలా ప్రశాంత్ అనే యువకుడు కూడా ఆ ప్రదేశంలోనే ద్విచక్రవాహనం నడుపుతూ ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డాడు. చర్లకు చెందిన చర్లకు చెందిన ఒక ఫైనాన్సియర్ వ్యాపారి తన భార్యతో కలిసి కారులో ప్రయాణిస్తూ ఆ ప్రదేశంలోనే కారు ప్రమాదానికి గురై భార్యభర్తలిద్దరూ మృత్యువాత పడ్డారు. రేగుబల్లి గ్రామానికి చెందిన మరో ఇద్దరు కూడా ద్విచక్రవాహనంపై వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. వారి ఇరువురికి కాళ్లు విరగడంతో ఇప్పటికి నడవలేని పరిస్థితిలో ఉన్నారు. చిన్న చిన్న ప్రమాదాలు అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు సమీపంలో ఆర్ అండ్ బీ ప్రధాన రహదారికి పక్కన ఉన్న కల్వర్ట్ ప్రహారీ గోడ కూలీ పోవడంతో అక్కడ కూడా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దుమ్ముగూడెం క్రాస్ రోడ్డులోని దాబా ఎదురుగా ఉన్న ఆ కల్వర్ట్‌కు మరమ్మత్తులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. నిత్యం అనేక మంది యాత్రికులు భద్రాచలంలోని స్వామి వారిని దర్శించుకుని పర్ణశాలలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి వచ్చి వెళ్తుంటారు. అనేక ప్రాంతాల నుండి యాత్రికులు పర్ణశాల రావడం ఈ రహదారి వారికి కొత్తది అవ్వడం వల్ల మూలమలుపుల వద్ద అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సంబంధిత ఆర్ అండ్ బీ శాఖ అధికారులు ఈ రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ఆ మూలమలుపు వద్ద ఉన్న మైలు రాయిని తొలగించి వేరే ప్రదేశంలో నిర్మించాలని ప్రమాద హెచ్చరిక బోర్డులు నిర్మించాలని పలువురు వాహనదారులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ముగ్గురు మావోయిస్టు పార్టీ కొరియర్లు అరెస్టు

**- వివరాలు వెల్లడించిన ఎస్పీ వినీత్**

కొత్తగూడెం క్రైం, మే 12 - ప్రభాతవార్త:

జిల్లాలోని చర్ల పోలీస్ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ పోలీసులు చర్ల లక్ష్మీకాలనీ సమీపంలో సంయుక్తంగా వాహనాలు ఆపి తనిఖీ చేస్తున్నారు. ఈ సమయంలో వారి వద్ద పేలుడు పదార్థాలు ఉన్నట్లు నిర్ధారించి వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఈ ముగ్గురు నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన కొరియర్లుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ... చర్ల మండలానికి చెందిన గుర్రాల విజయ్‌కుమార్, భీమవరపు సాయి, భీమవరపు ప్రవీణ్‌లు అరెస్టు అయిన వారిలో ఉన్నారు. వీరి వదనద నుంచి పల్సర్ బైక్, 3 అడుగుల పొడవు ఉన్న ఇత్తడి రాడ్లు (20), 2 అడుగుల పొడవు ఉన్న ఇత్తరి రాడ్లు (10), జిలెటిన్ స్టిక్స్, మెడిసిన్స్, సుమారు 15 మీటర్ల పొడవు గల కార్డెక్స్ వైరును స్వాధీనపర్చుకోవడం జరిగింది. అరెస్టు అయిన ముగ్గురు గత కొంత కాలంగా నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి కొరియర్లుగా పనిచేస్తూ మావోయిస్టు పార్టీ దళాలకు అవసరమయ్యే నిత్యావసరాలను, పేలుడు పదార్థాలను, ఇతర వస్తువులను సరఫరా చేస్తున్నారు. వీరు గత కొంతకాలంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగే సంతలకు వెళూనత కూరగాయల వ్యాపారం చేసేవారు. వీరిని నిషేదిత సీపీఐ మావోయిస్టు దళ నాయకులైన కొయ్యడ సాంబయ్ అలియాస్ ఆజాద్, అరుణ, అర్జున్, ఇతర దళ సభ్యులు ప్రలోభాలకు గురిచేసి వీరిని తమ కొరియర్లుగా మార్చుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారని అన్నారు. అమాయక ఆదివాసీలను ఇబ్బందులకు గురిచేయడమే కాక, ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, ఇటువంటి నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ సభ్యులపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ సాయిమనోహర్, 141 సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ ధర్, అడిషనల్ కమాండెంట్ కమల్ వీర్ యాదవ్, చర్ల సీఐ అశోక్‌లు పాల్గొన్నారు.

# సి.బి.ఎస్.ఇ పది ఫలితాల్లో శ్రీనగర్ రెజోనెన్స్ విద్యార్థుల ప్రభంజనం



ఖమ్మం విద్యావిభాగం, మే 12, ప్రభాతవార్త:

రెజోనెన్స్ వారి ఆధ్వర్యంలో శ్రీ నగర్‌లో నిర్వహిస్తున్న సి.బి.ఎస్.ఇ పాఠశాలలో నేడు ప్రకటించి పది ఫలితాలలో శ్రీనగర్ రెజోనెన్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల డైరెక్టర్‌లు ఆర్‌వి.నాగేంద్రకుమార్,కొల్లిపర నీలిమలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు వి.నవీన్, కె. వెన్నెల 472/500 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. ఎం.జీవన్ రాజ్ 467, సాయి మనోజ్ఞ 441, వి. హర్షిత్ 438, పి.సువంత్ 433, సిహెచ్. జశ్వంత్ 428, ఎన్.హారిక 425, వి. హెచ్.గణేష్ 420, జనని 419,ధనుష్ 415 మార్కులు సాధించారని వారు తెలిపారు. 400 పైగా మార్కులు సాధించిన వారు 11 మంది విద్యార్థులున్నారని తెలిపారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించారని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను, రెజోనెన్స్ యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందించారు.